ధర్నానుద్దేశించి మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు ప్రభాకర్‌రెడ్డి

మణిపూర్ మారణహోమాన్ని ఆపాలి

- మతోన్మాదాన్ని రెచ్చగొడుతున్న మణిపూర్ ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేయాలి
- మహా మహాప్రదర్శనలో కర్నూలు పౌర సమాజం

కర్నూలు నగరంలో ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు

ప్రజాశక్తి -కర్నూలు అగ్రికల్చర్

మణిపూర్ మారణహోమాన్ని ఆపాలని, మతోన్మాదాన్ని రెచ్చగొడుతున్న మణిపూర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని భర్తరఫ్ చేయాలని కర్నూలు పౌర సమాజం ఆధ్వర్యంలో 42 ప్రజాసంఘాలు కలిసి జిల్లా పరిషత్ నుంచి కలెక్టరేట్ వరకు భారీప్రదర్శన నిర్వహించి నిరసన తెలిపారు. కలెక్టరేట్ ఎదుట రెండు గంటల పాటు ధర్నా నిర్వహించారు. మహిళలను నగ్నంగా తిప్పి అత్యాచారాలు చేసి చంపిన మానవ మగాలను కఠినంగా శిక్షించాలని, కుకీలు నివసించే కొండ ప్రాంతంలో ఉన్న పచ్చరాయి కోసం మతఘర్షణలు సృష్టించి ఆర్థిక నేరగాళ్ళకు అప్పజెప్పాలని చూస్తున్న ప్రభుత్వ విధానాలను వ్యతిరేకించాలని, మణిపూర్ రాష్ట్రంలో జరుగుతున్న మారణహోమాన్ని ఆపలేని బిజెపి రాష్ట్ర ప్రభుత్వాన్ని బర్త్ రఫ్ చేయాలని పెద్దపెట్టున నినాదాలు చేశారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అబ్దుల్లా అధ్యక్షతన జరిగిన ధర్నానుద్దేశించి ఆర్థిక వేత్త ప్రొపెసర్ మన్సూర్ రహ్మాన్, శ్రామిక మహిళా సంఘం జిల్లా కార్యదర్శి పి.నిర్మల, ఐద్వా జిల్లా కార్యదర్శి ఎన్.అలివేలు, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి ఎండి.ఆనంద్‌బాబు, జమాతే ఇస్లాం హింద్ కార్యాదర్శి ఉమేర భానుసాహేబ్, అవాజ్ జిల్లా ఉపాధ్యక్షులు ఇక్బాల్ హుస్సేన్, మహమ్మద్ షరీఫ్, ఎంఆర్‌పిఎస్ జిల్లా అధ్యక్షులు కిరణ్, జాతీయ మాల మహానాడు కార్యదర్శి మునయ్య, ఎఐడిఎస్ఒ రాష్ట్ర అధ్యక్షులు హరీష్ కుమార్ మాట్లాడారు. దేశం మొత్తంగా మణిపూర్ మారణ హోమంపై గగ్గోలు పెడుతుంటే దేశ ప్రధాని మాత్రం పార్లమెంటులో మణిపూర్ సమస్యను ప్రధాన సమస్యగా గుర్తించలేదన్నారు. పోలీస్ స్టేషన్లలో దూరి తుపాకులను కొల్లగొట్టి, ప్రార్థన ఆలయాలనే కాక గిరిజనుల ఇళ్లను ఇండ్లలో మనుషులు ఉండగానే నిప్పు పెట్టి కాల్చి చంపుతూ, అమ్మ తనాన్ని నగ్నంగా నడివీధుల్లో ఊరేగించి, సామూహిక అత్యాచారాలు చేసి చంపుతున్నా ,దేశ ప్రధానికి చీమకుట్టినట్లుగా కూడా లేదన్నారు. మరణ హోమాన్ని ఆపలేని ఆ రాష్ట్ర ప్రభుత్వాన్ని వెంటనే రాష్ట్రపతి భర్త రఫ్ చేయాలని డిమాండ్ చేశారు. పట్టణ పౌర సంక్షేమ సంఘం, డివైఎఫ్ఐ, ఆర్ వి ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శులు ఇరిగినేని పుల్లారెడ్డి, వై నగేష్, సి గురు శేఖర్, సిఐటియు జిల్లా అధ్యక్షులు పిఎస్ రాధాకష్ణ, హిమాంలు హఫీజ్ అల్లాబకాస్, హఫీస్ చాంద్ భాషా, పాస్టర్లు గుర్రం రవి, ఎస్ రవికుమార్, జోసఫ్, హిందీ పండిట్ కళాశాల ప్రిన్సిపల్ నిస్సార్ అహ్మద్, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధి మద్దిలేటి మాట్లాడుతూ ఆచార సాంప్రదాయాల పేరుతో మత ఉన్మాదాన్ని కొనసాగిస్తున్న ప్రభుత్వాలన్ని అనాగరిక కాలానికి తిరిగి తీసుకువెళ్తున్నాయన్నారు. ఇది రాష్ట్ర ప్రేరేపిత ఉగ్రవాదం అన్నారు. హ్యూమన్ రైట్స్ జిల్లా అధ్యక్షులు అవేజ్ అహ్మద్, తాండ్రపాడు సర్పంచ్ బాలపీర, జమాతే ఇస్లాం హింద్ నాయకులు బషీర్, ఫరూక్, ఆవాజ్ నాయకులు చోటు, ఫయాజుల్ కరీం, అబ్దుల్ నవాజ్, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రాఘవేంద్ర, హుస్సేన్‌బాష, ఎస్ఎఫ్ఐ నగర అధ్యక్ష కార్యదర్శులు అమర్, సాయి, కెవిపిఎస్ దళిత మహిళా విభాగం, కాటికాపరి గుంతలు తీసే బేగరుల సంఘం, స్కావెంజర్స్ కార్మిక హక్కుల పోరాట సంఘం జిల్లా కార్యదర్శులు డి విజయమ్మ, ఎన్ జి కృష్ణ, ఆంధ్ర గురుస్వామి, చర్మకార వృత్తిదారుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు చక్రపాణి, ఐద్వా జిల్లా ఉపాధ్యక్షులు పిఎస్ సుజాత, వేణి, విజయ కుమారి, సిఐటియు నగర అధ్యక్ష కార్యదర్శులు అబ్దుల్లా, విజయ్, రామకృష్ణ తో పాటు మరో 2000 మంది విద్యార్థులు, యువకులు పాల్గొన్నారు.

బిజెపి వైఖరి మార్చుకోవాలి

- విభజన హామీలను అమలు కు సాగే ఉద్యమాలను బలపరచండి
- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ప్రభాకర్ రెడ్డి

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

కడపలో స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేయడం లాభదాయకం కాదని, అక్కడ స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేయడం సాధ్యం కాదని పార్లమెంటులో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి ప్రకటించడం రాయలసీమ ప్రాంత ప్రజలను అవమానించడమే అని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు కె.ప్రభాకర్ రెడ్డి విమర్శించారు. కేంద్ర మంత్రి ప్రకటనకు వ్యతిరేకంగా సోమవారం కలెక్టరేట్ ముందు సిపిఎం ఓల్డ్ సిటీ కార్యదర్శి ఎం.రాజశేఖర్ అధ్యక్షతన జరిగిన ధర్నాను ఉద్దేశించి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడారు. 2014లో టిడిపి బిజెపి కలిసి తాము అధికారంలోకి వస్తే పదేళ్ల పాటు రాష్ట్రానికి ప్రత్యేక హోదా తెస్తామని, వెనకబడిన రాయలసీమకు బుందేల్ ఖండ్ తరహా ప్యాకేజీ ఇస్తామని, కడపలో స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేస్తామని ఇచ్చిన హామీ నేటికీ నెరవేరలేదన్నారు. ప్రజలను నమ్మించి మోసం చేయడంలో బిజెపికి ఎవరు సాటిరారని ఆయన ఘాటుగా విమర్శించారు. బిజెపి,టిడిపి ఆంధ్ర రాష్ట్ర ప్రజలను నమ్మించి గొంతుకోశాయన్నారు. నాకు 25 ఎంపీలు ఇస్తే కేంద్రం మెడలు వంచి ప్రత్యేక హోదా తెస్తానని వెనుకబడిన ప్రాంతాలకు ప్రత్యేక ప్యాకేజీ తెస్తానని ప్రగల్భాలు పలికిన జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చి నాలుగేళ్లు గడిచినా కేంద్ర ప్రభుత్వంపై ఎలాంటి ఒత్తిడి చేయకుండా ఆంధ్ర రాష్ట్ర ప్రజలను వైసిపి కూడా మోసం చేస్తుందని విమర్శించారు. పార్లమెంటులో కేంద్ర మంత్రి ప్రకటిస్తుంటే పార్లమెంట్లో హాలులో ఉన్న టిడిపి, వైసిపి ఎంపీలు ముద్దపప్పుల్లా కూర్చోవడం తప్ప ఆ ప్రకటనకు వ్యతిరేకంగా ఒక్క మాట కూడా మాట్లాడకపోవడం దుర్మార్గమైన చర్య అన్నారు. కేంద్రంలోని బిజెపి వైఖరి మారాలన్నా, రాష్ట్రంలో ఉన్న వైసిపి వైఖరి మారాలన్నా ప్రజలు ఐక్యమత్యంతో వెనుకబడిన రాయలసీమ కర్నూలు జిల్లాలకు రావాల్సిన నిధులను రాబట్టడం కోసం ఐక్యమై పోరాటాలు చేయాలన్నారు. బిజెపి వైసిపి నాయకులు వస్తే నిలదీయాలని పిలుపునిచ్చారు. సిపిఎం జిల్లా కార్యదర్శి డి.గౌస్‌దేశాయ్, జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు రాధాకృష్ణ, నగర కార్యదర్శి టి.రాముడు, విజయ్, అబ్దుల్లా పాల్గొన్నారు.

అప్పుల బాధ తాళలేక యువ రైతు ఆత్మహత్య

ప్రజాశక్తి- పత్తికొండ

అప్పుల బాధ తాళలేక యువ రైతు ఆత్మహత్య చేసుకున్న సంఘటన పత్తికొండ మండలంలో సోమవారం చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు మేరకు పత్తికొండ పట్టణంలో చింతకాయల వీధి చెందిన దేవగట్టు రవికుమార్ (26) ఆరు ఎకరాల పొలం పంట సాగు కోసం దాదాపు రూ.4 లక్షల వరకు అప్పులు చేశారు. అప్పుల వాళ్ల ఒత్తిళ్లు అధికం కావడంతో తీవ్ర మనస్తాపంతో తన పొలంలోకి వెళ్లి పురుగు మందు తాగి ఆత్మహత్య చేసుకున్నారు.

బిఎస్ఎన్ఎల్ పెన్షనర్లకు పేరివిజన్ చేయాలి

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

ఆల్ ఇండియా బిఎస్ఎన్ఎల్ డిఒటి పెన్షనర్స్ కు పెన్షన్ పేరివిజన్ చేయాలని అసోసియేషన్ జిల్లా కార్యదర్శి మద్దిలేటి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం బిఎస్ఎన్ఎల్ అసోసియేషన్ జాయింట్ ఫోరం పెన్షన్ డివిజన్ పై ఇచ్చిన పిలుపు మేరకు కర్నూలు శ్రీనివాస నగర్‌లోని ఈటెన్ బి టెలిఫోన్ ఎక్స్ఛేంజ్ దగ్గర యూనియన్ అధ్యక్షులు ఎం.శివారెడ్డి అధ్యక్షతన ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం కార్యదర్శి మద్దిలేటి, ట్రెజరర్ కెసిహెచ్. సుబ్రహ్మణ్యం, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి. అంజిబాబు మాట్లాడారు. 2017 నుండి పేరివిజన్‌కు సంబంధం లేకుండా పెన్షన్ రివిజన్ 15శాతం, ఫిట్‌మెంట్‌తో ఐడిఎ పే స్కేల్ పై రివిజన్ జరగాలని డిమాండ్ చేశారు. 2017 లో జరిగిన మూడవ పేరివిజన్ ప్రకారం 15శాతం పెన్షన్ పెంచాల్సి ఉందన్నారు. ప్రభుత్వం ఇప్పటికీ పే రివిజన్‌ను అమలు చేయడం లేదని అన్నారు. పే రివిజన్ అమలు చేయమని ప్రభుత్వాన్ని అడిగితే సంస్థ నష్టాల్లో ఉందని, పేరివిజన్ అమలు చేయలేమని చెబుతున్నారని అన్నారు. సంస్థ నష్టాలకు పెన్షనర్లకు సంబంధం లేదని, ఎంతో సేవ చేసి రిటైర్డ్ అయిన ఉద్యోగులకు సముచిత స్థానం ఇచ్చి ఆదుకోవల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందని తెలిపారు. అయినా బిఎస్ఎన్ఎల్ అనేది లాభార్జన కోసం నడుస్తున్న సంస్థ కాదని, ఇది సేవారంగమని ప్రజల సేవ కోసమే ప్రభుత్వం నడుపుతున్న సంస్థ అని అన్నారు. నష్టాలలో ఉన్న సంస్థలనే కాకుండా లాభాలతో నడిచే ప్రభుత్వ రంగ సంస్థలను కూడా కారు చౌకగా తన అణుంగులకు అప్పజెప్పే పనిలో కేంద్ర ప్రభుత్వం ఉందని విమర్శించారు. విశాఖ ఉక్కు అందుకు ఉదాహరణ అని తెలిపారు. దేశంలో ఐదు లక్షల మంది ఉన్న పెన్షనర్స్ పట్ల కేంద్ర ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం వహిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే ఈ సమస్యపై జులై ఆరున దేశవ్యాప్తంగా బ్లాక్ డే నిర్వహించినట్లు తెలిపారు. ఈరోజు జరుగుతున్న ఆందోళన రెండో దశని ,మూడవ దశ ఆందోళన ఆగస్టు 21 నుండి 25 వరకు ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద ఐదు రోజులపాటు ధర్నా చేస్తామన్నారు. బిఎస్ఎన్ఎల్ పెన్షనర్లు పాల్గొన్నారు.

ధర్నా చేస్తున్న బిఎస్ఎన్ఎల్ పెన్షనర్స్

నులిపురుగుల నివారణకు కృషి

- 10న చిన్నారులందరికీ మాత్రలు
- కలెక్టర్ డాక్టర్ సృజన

ప్రజాశక్తి-కర్నూలు అగ్రికల్చర్

నులిపురుగుల నివారణ ద్వారా చిన్నారుల బాల్యాన్ని పరిరక్షించేందుకు ఈనెల 10న నులి పురుగుల నివారణ మందులు అందించి ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దేలా వైద్య, అనుబంధ శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ డాక్టర్ జి.సృజన ఆదేశించారు. సోమవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జగనన్నకు చెబుదాం-స్పందన కార్యక్రమం అనంతరం నులిపురుగుల నివారణ పై కలెక్టర్ సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ నులి పురుగుల నివారణ కార్యక్రమాన్ని ప్రతి సంవత్సరం రెండు పర్యాయాలు నిర్వహిస్తామన్నారు. అందులో భాగంగా మొదటి విడత మార్చి 14న నిర్వహించామని,ఆగస్టు 10న అంగన్వాడీ కేంద్రాలు, పాఠశాలలు (ప్రభుత్వ , ప్రైవేటు), జూనియర్ కళాశాలు, ఐటిఐ, పాలిటెక్నిక్ కళాశాలలో ఉన్న చిన్నారులకు, విద్యార్థులకు నులి పురుగు నివారణ మాత్రలు అందజేయాలన్నారు. ఒక సంవత్సరం నుండి 2సంవత్సరాల చిన్నారులకు భోజనం తరువాత అల్బెండజోల్ సగం మాత్ర, 3సం.ల నుండి 19సం.ల విద్యార్థులకు అల్బెండజోల్ ఒక మాత్ర భోజనం అనంతరం అందజేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈనెల 10న పొరపాటున సదరు మాత్రలు తీసుకోని వారికి మరల మాప్-అప్ కార్యక్రమం ద్వారా ఈనెల 18న మాత్రలు ఇస్తామన్నారు. జ్వరం ఉన్నప్పుడు ఈ మాత్రలను తీసుకోకూడదన్నారు. మధ్యాహ్న భోజనం అనంతరం ఆల్బెండజోల్ మాత్రలు తీసుకున్న పిల్లలు స్కూల్లోనే ఉండాలన్నారు, వారికి ఏమైనా ఇబ్బందులు తలెత్తితే 108, 104 సిబ్బందిని అందుబాటులో ఉండాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాల్లోని విద్యార్థులకు అందజేయాలన్నారు. ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం కోసం చిన్నారుల ఆరోగ్యం పట్లశ్రద్ధ వహించడం మన అందరి బాధ్యతని కలెక్టర్ గుర్తు చేశారు. అందుకుగాను అవసరమైన పోస్టర్లు, ఆడియో, దృశ్య మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం కల్పించాలన్నారు. జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య, డిఎంహెచ్ఒ డాక్టర్ రామగిడ్డయ్య, డిఇఒ రంగారెడ్డి, ఇంచార్జి ఐసిడిఎస్ పిడి ఉమమహేశ్వరి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

గోడపత్రికను ఆవిష్కరిస్తున్న కలెక్టర్, అధికారులు

స్పందన అర్జీలకు సంపూర్ణ పరిష్కారం : కలెక్టర్

స్పందన కార్యక్రమం ద్వారా స్వీకరించిన ప్రతి అర్జీని అర్జీదారుడు సంతప్తి చెందే స్థాయిలో నాణ్యతతో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక "జగనన్నకు చెబుదాం-స్పందన" కార్యక్రమంలో ప్రజల నుండి వినతులను కలెక్టర్, జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య స్వీకరించారు. డిఆర్ఓ నాగేశ్వరరావు, జిల్లా అధికారులు, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ జగనన్నకు చెబుదాం, స్పందన గ్రీవెన్స్‌లను నాణ్యతతో గడువులోగా పరిష్కరించాలన్నారు. రీ ఓపెన్ అయిన వాటికి సరైన రీతిలో ఎండార్స్‌మెంట్లు ఇచ్చి పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక స్పందన కార్యక్రమం లో కొన్ని వినతులు ఆదోని మండలం చిన్నహరివాణం గ్రామ నివాసి అంజనమ్మ రాసుకున్న విన్నపం ఏమనగా తన సర్వే నెంబర్ 28/ఎలో ఎకరా 46 సెంట్లు భూమి ఉందని, అన్ లైన్ లో మాత్రం కేవలం 74 సెంట్ల భూమి మాత్రమే నమోదు చేశారని, మిగులు భూమిని కూడా అన్ లైన్ లో నమోదు చేయించాలని కోరుతూ అర్జీని సమర్పించారు. ఆస్పరి మండల కేంద్ర నివాసి పింజారి బీబి ఫిర్యాదులో తన సర్వే నెంబర్ 253లో 3 ఎకరాల భూమి ఉందని, ఆన్ లైన్‌లో తన పేరుకు బదులుగా వేరే వారి పేరు నమోదు చేశారన్నారు. తన దగ్గర ఉన్న ఒరిజినల్ డాక్యుమెంట్స్ పరిశీలించిన అనంతరం ఆన్‌లైన్‌లో తన పేరు నమోదు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. ఈ విధంగా పలు సమస్యలతో కూడిన వినతిపత్రాలను సమర్పించారు. కార్యక్రమంలో జిల్లా అధికారులు పాల్గొన్నారు.

స్పందనలో వినతులు స్వీకరిస్తున్న ఎస్పి జి.కృష్ణకాంత్

స్పందన ఫిర్యాదులను పరిష్కరించండి :ఎస్పి

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

స్పందన ద్వారా స్వీకరించిన ఫిర్యాదుల పై త్వరితగతిన స్పందించి పరిష్కరించాలని పోలీసు అధికారులను జిల్లా ఎస్పి జి.కృష్ణ కాంత్ ఆదేశించారు. జిల్లా పోలీసు కార్యాలయంలో ఆయన సోమవారం స్పందన కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి స్పందనకు వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాదు దారులతో ఎస్పి మాట్లాడారు. స్పందన కార్యక్రమానికి మొత్తం 75 ఫిర్యాదులు అందాయన్నారు. స్పందన కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఎస్పి హామీ ఇచ్చారు. అడిషనల్ ఎస్పి అడ్మిన్ టి.సర్కార్ , లీగల్ అడ్వైజర్ మల్లికార్జునరావు, సిఐలు పాల్గొన్నారు.

జి జి హెచ్ సూపరిన్‌టెన్‌డెంటుగా డాక్టర్ వెంకట రంగారెడ్డి

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల సూపరింటెండెంట్‌గా మెడికల్ గ్యాస్ట్రోఎంటరాలజీ ప్రొఫెసర్ డాక్టర్ వి.వెంకట రంగారెడ్డి సోమవారం బాధ్యతలు చేపట్టారు. పదవి విరమణ పొందిన డాక్టర్ జి.నరేంద్రనాథ్ రెడ్డి తన బాధ్యతలను డాక్టర్ బి.వెంకట రంగారెడ్డికి అప్పగించారు. నరేంద్రనాథ్ రెడ్డి, కర్నూలు మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సుధాకర్, డాక్టర్ వెంకట రంగారెడ్డికి పుష్ప గుచ్చాలు అందించి అభినందనలు తెలిపారు.

మిడ్ డే మీల్స్ వర్కర్లకు బడ్జెట్ పెంచాలి

కలెక్టరేట్ ఎదుట ధర్నానుద్దేశించి మాట్లాడుతున్న పి.నిర్మల

ప్రజాశక్తి కర్నూలు కలెక్టరేట్

ఎపిమధ్యాహ్న భోజన పథకం కార్మికులకు కేంద్ర బడ్జెట్ పెంచాలని సిఐటియు జిల్లా కార్యదర్శులు నిర్మలమ్మ, కె.నాగేశ్వరరావు, జిల్లా అధ్యక్షులు పిఎస్ రాధాకృష్ణ డిమాండ్ చేశారు. సోమవారం ఎపి మధ్యాహ్న భోజన పథకం కార్మికులు, ఆయాల సమస్యలను పరిష్కరించాలని కలెక్టరేట్ వద్ద సిఐటియు ఓల్డ్ సిటీ కమిటీ కార్యదర్శి విజయ్ అధ్యక్షతన జరిగిన ధర్నాలోవారు మాట్లాడారు. ఎపి మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ సిఐటియు ,ఎపి పాఠశాలలో పనిచేస్తున్న ఆయాల యూనియన్ జిల్లా నాయకులు లీలావతి ,ఎస్తేరమ్మ, మద్దమ్మ మాట్లాడారు. నాడు నేడు కింద గదుల నిర్మాణం పెరుగుతుందన్నారు. వాటికనుగుణంగా ఆయాల సంఖ్యను పెంచాలని 9, 10 తరగతుల హెల్పర్లకు వేతనాల పద్ధతి ఉండాలని, జాబ్ చార్ట్ ప్రకటించాలని , తొలగించకుండా చట్టం తీసుకురావాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పాఠశాలలో పనిచేస్తున్న నైట్ వాచ్మెన్ మే నెలలో విధులు నిర్వహించి మూడు నెలల నుండి వేతనాలు, బిల్లులు పెట్టకుండా రకరకాల పేర్లతో ఎంఇఒ ఆఫీస్ లకు పిలిపించడం విచారకరంగా ఉందన్నారు. తక్షణమే వాచ్మెన్ల వేతనాలు మంజూరు చేయాలని ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ధర్నాలో సంఘం నాయకులు ఎస్తేరమ్మ, సరోజమ్మ, దేవమ్మ, డబ్ల్యూ రావు, పద్మ అత్తరున్నిసా ఫరీదా, నాయకులు బజారమ్మ, సుజాత, సుగుణ, మోక్షమ్మ, అంకుల్ అమ్మ, విశ్రాంతమ్మ, వాచ్మెన్ల సంఘం గోపాలు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు : హాఫీజ్‌ఖాన్

ప్రజాశక్తి-కర్నూలు క్రైం

కర్నూలు నగరంలోని ఆయా సచివాలయలలో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో కర్నూలు ఎమ్మెల్యే హాఫిజ్ ఖాన్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా పలువురు లబ్ధిదారులకు సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్. జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత చేరువుగా చేసేందుకు జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ప్రభుత్వం పేదలకు చేస్తున్న సంక్షేమాన్ని అభివృద్ధిని చూసి ఓర్వలేక ప్రతిపక్ష నేత చంద్రబాబు నాయుడు తెలుగు తమ్ముళ్లు అసత్య ఆరోపణలకు, విమర్శలకు దిగుతున్నారన్నారు. ఎన్నికలు ముందుకు వస్తున్న సందర్భంగా నియోజకవర్గం లోని కొందరు ఏనాడూ లేని విధంగా ప్రజలపై ప్రేమ వలకబోస్తూ పెద్దయ్య, చిన్నయ్య నాటకాలకు తెరలేపారన్నారు. అర్హులకు ఆయా సర్టిఫికెట్లను అందజేశారు.కార్పొరేటర్లు నగరూరు శ్రీనివాసరావు, వార్డు ఇంచార్జిలు,స్పెషల్ ఆఫీసర్, సచివాలయం సిబ్బంది, సచివాలయం కన్వీనర్లు, పార్టీ ముఖ్య నాయకులు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

మణిపూర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని భర్తరప్ చేయాలి

ప్రజాశక్తి -కోడుమూరు

మణిపూర్ రాష్ట్ర ప్రజలపై మూడు నెలలుగా కొనసాగుతున్న మారణహోమాన్ని ఆపాలని, మణిపూర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేయాలని, మతోన్మాద బిజెపి ప్రభుత్వాన్ని తరిమి కొట్టాలని ఆవాజ్ రాష్ట్ర కార్యదర్శి సుభాన్ అన్నారు. సోమవారం కోడుమూరు కోట్ల సర్కిల్ వద్దప్రజా సంఘాలు, అఖిలపక్ష నాయకులు, ముస్లిం మైనార్టీ, క్రిస్టియన్ సంఘాలు, సిఐటియు, ఎఐటియుసి, ఆవాజ్ కమిటీల ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. కోట్ల సర్కిల్‌నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు ప్రదర్శన చేశారు. తహశీల్దార్‌కు వినతిపత్రం ఇచ్చారు. మహిళలను నగ్నంగా తిప్పి అత్యాచారాలు చేసి చంపిన మానవ మృగాలను కఠినంగా శిక్షించాలన్నారు. మణిపూర్ రాష్ట్ర ప్రభుత్వ విధానాలను వ్యతిరేకించాలని సుభాన్ అన్నారు. ప్రధాని మణిపూర్ సంఘటనపై మౌనం వీడలేదన్నారు. కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి దామోదరం రాధాకృష్ణ, ఎంఆర్‌పిఎస్ జిల్లా అధ్యక్షులు ఆంధ్రయ్య, ముస్లిం మైనారిటీ నాయకులు ఇంతియాజ్, ముస్తఫా, ఇక్బాల్ మాట్లాడుతూ దేశం మొత్తంగా మణిపూర్ మారణ హోమంపై గగ్గోలు పెడుతుంటే ప్రధాని మాత్రం మణిపూర్ సమస్యను ప్రధాన సమస్యగా గుర్తించలేదన్నారు.. ఇది రాష్ట్ర ప్రేరేపిత ఉగ్రవాదం అన్నారు. డాక్టర్, షాకీర్, సిపిఎం డివిజన్ కార్యదర్శిగఫూర్‌మియ్యా, చేనేత కార్మిక సంఘం నాయకులు, కె.రాజు,ఆయా సంఘాల నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

నిరసననుద్దేశించి మాట్లాడుతున్న సుభాన్

కమిషనర్‌కు వినతిపత్రం ఇస్తున్న టిజి జిల్లా అధ్యక్షుడు బిటి.నాయుడు, భరత్

నకిలీ ఓట్లను ఏరేయండి : టిడిపి

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

కర్నూలు నియోజకవర్గంలో ఉన్న నకిలీ ఓట్లను వెరిఫికేషన్ చేయాలని మున్సిపల్ కమిషనర్ భార్గవ్ తేజను కర్నూలు పార్లమెంట్ టిడిపి అధ్యక్షుడు బిటి నాయుడు, కర్నూలు నియోజకవర్గ ఇంచార్జీ టిజి భరత్, కోడుమూరు నియోజకవర్గ ఇంచార్జీ అకేపోగు ప్రభాకర్ కోరారు. కర్నూలులో ఒకే ఇంటి అడ్రస్సులో 20 ఓట్ల నుండి 150 ఓట్లపైనే ఉన్నట్లు తమ సర్వేలో తెలిసిందన్నారు. 80 సంవత్సరాల వయస్సున్న వారి నుండి 120 సంవత్సరాల వయస్సు ఉన్న వారు కూడా ఓటర్లుగా కర్నూలు నియోజకవర్గంలో 2600 మంది దాకా ఉన్నారన్నారు. 120 ఏళ్ల వయస్సు వారు కర్నూలులో ఓటర్లుగా ఉండటం ఆశ్చర్యం కలిగిస్తోందన్నారు. ఇక అడ్రస్సులు లేని ఓట్లు చాలానే ఉన్నాయని, కర్నూలు నియోజకవర్గ పరిధిలోని 33 వార్డుల్లో పరిశీలించి ఈ సమాచారాన్ని సేకరించినట్లు తెలిపారు. ఈ నకిలీ ఓట్లపై తగిన వెరిఫికేషన్ చేయాలని వినతిపత్రం అందజేశారు. కర్నూలు నియోజకవర్గంలో ఉన్న ఓట్లలో సగం మంది ఓట్లు కూడా ఆధార్ కార్డుతో లింక్ కాలేదని.. దీనిపై దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు గున్నామర్క్, మన్సూర్ ఆలీఖాన్, శ్రీధర్, వినోద్ పాల్గొన్నారు.

టిజివి కళాక్షేత్రానికి ఐదు హనుమ అవార్డులు

ప్రజాశక్తి-కర్నూలు కల్చరల్

ఈనెల 23 నుండి 30 వరకు తిరుపతి మహతి ఆడిటోరియంలో అభినయ ఆర్ట్స్ 23వ జాతీయస్థాయి పద్య నాటక పోటీలు సాంఘిక నాటక పోటీలు జరిగాయి. ఇందులో టిజివి కళాక్షేత్రం కర్నూలు కళాకారులు 26న శ్రీకృష్ణ కర్ణార్జునీయము పద్య నాటకాన్ని ప్రదర్శించారు. పోటీలు 30న ముగిశాయి. ఆదివారం రాత్రి ఫలితాలను తిరుపతి మహతి ఆడిటోరియంలో ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి ప్రకటించి విజేతలకు జ్ఞాపికలు నగదు పారితోషికం అందజేశారు. ఇందులో టీజీవి కళాక్షేత్రానికి ఉత్తమ తృతీయ బహుమతి పారితోషికం రూ.30 వేలతో పాటు జ్ఞాపికను అందజేశారు. అదేవిధంగా వ్యక్తిగతంగా నాలుగు హనుమ అవార్డులు వచ్చాయి. ఉత్తమ దర్శకత్వం పత్తి ఓబులయ్య, ఉత్తమ సహాయ నటుడు జీవి శ్రీనివాసరెడ్డి, ఉత్తమ నటి సురభి వెంగమాంబ, ఉత్తమ రంగాలంకరణ సురభి సంతోష్‌కు అందాయి. ఈ విధంగా మొత్తం ఐదు హనుమ అవార్డులను సాధించడం పట్ల కళాక్షేత్రం అధ్యక్షులు ప్రతి ఓబులయ్య,జిల్లా రంగస్థలం కళాకారుల సంఘం అధ్యక్షులు గుర్రపుసాల అంకయ్య, కళాకారులు వివి రమణారెడ్డి, గాండ్ల లక్ష్మన్న తదితరులు హర్షం ప్రకటించారు.

కోసిగి మండలాభివృద్ధికి కృషి

- మంత్రాలయం ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి

ప్రజాశక్తి - కోసిగి

మాట్లాడుతున్న ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి

నియోజకవర్గంలోని కోసిగి మండలానికి ఎక్కువ నిధులు కేటాయించి అభివృద్ధికి కృషి చేస్తామని ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి తెలిపారు. సోమవారం ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిడిఒ రాజేంద్ర ప్రసాద్, తహశీల్దార్ రుద్రగౌడ్ ఆధ్వర్యంలో మండలాభివృద్ధిపై వివిధ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి హాజరయి మాట్లాడారు. మండలంలో తాగు, సాగునీరు, పారిశుధ్యం, సిసి రోడ్లకు ఎక్కువ నిధులు కేటాయించినట్లు తెలిపారు. సాగునీటి ప్రాజెక్టులు కడిదొడ్డి, ఐరనగల్లు లిఫ్ట్ ఇరిగేషన్ మంజూరుతో పాటు రూ.2 కోట్లతో సాగునీటి కాలువల లైనింగ్ పనులు పూర్తి చేయిస్తామని చెప్పారు. రూ.1.10 కోట్లతో ఇతర కాలువల లైనింగ్ పనులు చేపట్టేలా టెండర్లు పిలిచినట్లు తెలిపారు. తాగునీరు, పారిశుధ్యంపై రూ.15 కోట్లు పనులు, పులికనుమ రిజర్వాయర్ మిగులు నిధులు రూ.6 కోట్లతో కోసిగికి సాగు, తాగునీరు అందిస్తామని చెప్పారు. ఎంపీ సంజీవ్ కుమార్ నిధులు రూ.1.05 కోట్లు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య నిధులు రూ.20 లక్షలతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. డిఇలు అశ్వర్థామ, లాల్ కృష్ణయ్య, వైద్యాధికారి డాక్టర్ మనోజ్ కుమార్, ఎఇలు యుగంధర్ రెడ్డి, మల్లికార్జున రెడ్డి, వీరేష్, శేఖర్, రాజేష్, ఎఒ రాజు, ఎపిఎం సత్యమ్మ, ఇఒఆర్‌డి అరుణ్ రషీద్ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

'గడపగడపకు'ను జయప్రదం చేద్దాం : వైసిపి

ప్రజాశక్తి - చిప్పగిరి

మండలంలోని రామ దుర్గం గ్రామంలో మంగళవారం జరిగే 'గడపగడపకు మన ప్రభుత్వం' కార్యక్రమాన్ని జయప్రదం చేద్దామని వైసిపి నాయకులు కోరారు. సోమవారం మండల కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలూరు మార్కెట్ యార్డు ఛైర్మన్ గుమ్మనూరు నారాయణ, ఎంపిపి భర్త, వైసిపి యువ నాయకులు జూటూరు మారయ్య, వైసిపి కన్వీనర్ ఏరూరు రంగస్వామి, యువజన నాయకులు వీరవిక్రాంత్‌రెడ్డి మాట్లాడారు. మంగళవారం రామదుర్గం గ్రామంలో ప్రజల సమస్యలను తెలుసుకొని పరిష్కరించేందుకు సర్పంచి రోహిణి ఆధ్వర్యంలో 'రచ్చకట్ట' 'గడపగడపకు మన ప్రభుత్వం' నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరామ్ హాజరవుతారని చెప్పారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు తరలి వచ్చి జయప్రదం చేయాలని కోరారు. సర్పంచి గోవిందరాజులు, వైసిపి నాయకులు బెల్డోన గోవిందు, రాజన్న, షేకన్న, లింగన్న, వలీ పాల్గొన్నారు.

వేలం పాటలో పాల్గొన్న పత్తికొండ డిఎల్‌పిఒ ప్రకాష్ నాయుడు

పోటాపోటీగా కూరగాయల మార్కెట్ వేలం

ప్రజాశక్తి - ఆస్పరి

మండలంలోని బిల్లే కలు పంచాయతీ ఆవరణలో నిర్వహిం చిన కూరగాయల మార్కెట్ వేలంపాటలు రస వత్తరంగా సాగాయి. సోమవారం పత్తికొండ డిఎల్‌పిఒ ప్రకాష్ నాయుడు ఆధ్వర్యంలో మార్కెట్ వేలం పాటలు నిర్వహించారు. సర్పంచి శ్రీనివాసులు అధ్యక్షతన వేలంపాట ప్రారంభించారు. ఈ వేలం పాటలో 8 మంది పాటదారులు పాల్గొన్నారు. పోటాపోటీగా సాగిన వేలంపాటలో గిత్త నల్లన్న రూ.58,50,750లకు పాటను దక్కించుకున్నారు. గతేడాది కంటే ఈఏడాది రూ.4,12,750 పంచాయతీకి ఆదాయం వచ్చిందని డిఎల్‌పిఒ ప్రకాష్ నాయుడు తెలిపారు. ఇఒఆర్‌డి నరసింహా రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు లక్ష్మన్న, సునీల్ కుమార్, వైసిపి మండల కన్వీనర్ పెద్దయ్య, మాజీ ఎంపిటిసి వెంకటేష్, మాజీ సొసైటీ డైరెక్టర్ కృష్ణ, నాయకులు హనుమంతు రెడ్డి, తిమ్మన్న, మహేష్, వీరేష్, రఘు పాల్గొన్నారు.

బాలిక కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే బీవీ పరామర్శ

ప్రజాశక్తి - గోనెగండ్ల

మండలంలోని గంజిహళ్లి గ్రామంలో గతనెల 19న అత్యాచారయత్నానికి గురైన బాలిక కుటుంబ సభ్యులను సోమవారం రాత్రి ఎమ్మిగనూరు మాజీ ఎమ్మెల్యే బీవీ.జయ నాగేశ్వరరెడ్డి టిడిపి నాయకులు, కార్యకర్తలతో కలిసి పరామర్శించారు.

చదువులెలా సాగేది..?

- పుస్తకాల్లేవు...
- సరిపడ అధ్యాపకులూ లేరు
- ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు

ప్రజాశక్తి-ఆదోనిరూరల్

కళాశాలలో కూర్చున్న ఇంటర్మీడియట్ విద్యార్థులు

ఇంటర్మీడియట్ తరగతులు మొదలై నెలరోజులైంది. నేటికీ విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు అందలేదు. బోధించేందుకు సరిపడ అధ్యాపకులు లేరు. విద్యార్థులకు ఇబ్బందులు తప్పడంలేదు. అటు ప్రయివేటు కళాశాలల్లో విద్యాబోధన వేగం పుంజుకోగా ప్రభుత్వ ఇంటర్ విద్యార్థులు మాత్రం దిక్కులు చూడాల్సిన పరిస్థితి నెలకొంది. ప్రభుత్వ జూనియర్, మోడల్, కెజిబివి, గురుకుల జూనియర్ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ప్రభుత్వం ఉచితంగా పాఠ్య పుస్తకాలు పంపిణీ చేస్తున్న విషయం తెలిసిందే. గత మూడేళ్లుగా ఇంటర్మీడియట్ విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు అందడం లేదు.

ఇంటర్మీడియట్ పాఠ్య పుస్తకాలు బయటకొనండి

పాఠ్యపుస్తకాలు బయట కొనుగోలు చేసుకోవాలని చెప్పడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ విద్యా సంవత్సరం జూన్ 1 నుంచి ఇంటర్ తరగతులు ప్రారంభమయ్యాయి. పాఠ్యపుస్తకాలు సరఫరా చేయలేమని ప్రభుత్వం చేతులెత్తేసింది. మార్కెట్‌లో కొత్త పుస్తకాలు కొనాలంటే రూ.1500 నుంచి రూ.3 వేల దాకా ఖర్చు అవుతుందని విద్యార్థులు వాపోతున్నారు.

పేద విద్యార్థులకు ఆర్థిక భారం

జిల్లాలో 23 ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో 8 వేల మందికి మించి విద్యార్థులు లేరు. అందులో అధ్యాపకుల కొరత కూడా ఉంది. ఇందులోనూ గ్రామీణ పేద బడుగు, బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులే అధికంగా ఉంటున్నారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో గ్రామీణ ప్రాంత తల్లిదండ్రులకు పిల్లల చదువు భారంగా మారింది. కొందరు విద్యార్థులు పట్టణాలకు వచ్చి హాస్టల్‌లో ఉండి చదువుకుంటున్నారు. మరికొంతమంది ఆటోల్లో, బస్సుల్లో వచ్చి చదువుకుంటున్నారు. ఈ ఖర్చు భరించడమే తల్లిదండ్రులకు భారం కాగా, పుస్తకాలు కూడా కొనాలంటే ఎలా అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఒకవైపు పుస్తకాల భారం...
మరోవైపు గ్రూపులపై పెరిగిన ఫీజులు

ప్రథమ సంవత్సరం ఎంపిసి, బైపిసి విద్యార్థులకు అన్ని రకాల ఫీజులతో కలిపి రూ.2,210, ఆర్ట్స్ గ్రూపులు (హెచ్‌ఇసి, సిఇసి) రూ.1,920, ఒకేషనల్ సాంకేతిక విద్యా కోర్సులకు రూ.2,434 వసూలు చేస్తున్నారు. అడ్మిషన్ ఫీజు, రిజిస్ట్రేషన్ ఫీజు, దరఖాస్తు ఫీజు మరో రూ.1,500 అవుతుంది. ద్వితీయ సంవత్సరం విద్యార్థులు స్పెషల్ ఫీజు మాత్రమే చెల్లించాలి. సైన్స్ గ్రూపు విద్యార్థులు రూ.1,385, ఆర్ట్స్ గ్రూపు విద్యార్థులు రూ.942 చెల్లించాల్సి ఉంటుంది.

మధ్యాహ్న భోజనం నిలిపివేత

గతంలో కళాశాలలో చదువుతున్న ఇంటర్మీడియట్ విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రవేశపెట్టింది. కళాశాలలో గ్రామీణ ప్రాంత విద్యార్థులే అధికంగా ఉండడం, ఉదయమే వారి గ్రామాల నుంచి కళాశాలలకు వస్తుండడంతో వారికి మధ్యాహ్న భోజనం అందించాలని 2018లో నాటి ప్రభుత్వం మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేసింది. ఇప్పుడు మధ్యాహ్నం భోజనం కూడా అందడం లేదని విద్యార్థులు తెలిపారు. ఇక బీసీ హాస్టల్‌లో ఉండే విద్యార్థులు రావడం, పోవడం చాలా దూరం. మధ్యాహ్నానికి క్యారియర్ కట్టిస్తున్నారని విద్యార్థులు తెలిపారు.

చదువుకోవడం కష్టంగా ఉంది
- రాజు, ఇంటర్మీడియట్ విద్యార్థి, ఆదోని

ఇంటర్మీడియట్ పుస్తకాలు లేక చదువుకోవడం కష్టంగా ఉంది. పుస్తకాలు కొనుగోలు చేయడం మా తమ తల్లిదండ్రులకు ఆర్థిక భారం. భరించలేకపోతున్నాం. పాత పుస్తకాల విషయానికి వస్తే, దొరకడం కష్టంగా ఉంది. అందులోనూ సైన్స్ గ్రూపు విద్యార్థులకు ఇబ్బందులు తప్పడం లేదు.

రాష్ట్ర ప్రభుత్వం స్పందించి పుస్తకాలందించాలి
- శ్రీనివాసులు, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు

నెల క్రితమే కళాశాలను ప్రారంభించినా, ఇప్పటివరకు పుస్తకాలు అందకపోవడంతో ఇంటర్మీడియట్ విద్యార్థులకు తప్పడం లేదు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి విద్యార్థులకు పుస్తకాలు అందించాలి. లేకపోతే ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఉద్యమాలకు సిద్ధమవుతాం.

తృటిలో తప్పిన పెను ప్రమాదం...

- పెచ్చులూడి పడిన పాఠశాల పైకప్పు
- ఇద్దరు విద్యార్థులకు స్వల్ప గాయాలు

ప్రజాశక్తి - కోసిగి

నాలుగో తరగతి గదిలో 50 మంది విద్యార్థులు ఉపాధ్యాయులు బోధిస్తున్న పాఠాలను వింటున్న సమయంలో హఠాత్తుగా పైకప్పు నుంచి సిమెంట్ పెచ్చులూడి కింద పడ్డాయి. ఉపాధ్యాయులు చాకచక్యంగా వ్యవహరించి విద్యార్థులను గది నుంచి బయటకు తీసుకొచ్చారు. పైకప్పు పెచ్చులూడి కింద పడిన శబ్దానికి విద్యార్థులందరూ భయంతో బయటకు పరుగులు తీశారు. ఇందులో ఇద్దరు విద్యార్థినుల తలకు, చేతులకు స్వల్ప గాయాలయ్యాయి. కోసిగిలోని కుమ్మరివీధిలో ఉన్న జెఎంబి స్కూల్‌లో ఈ సంఘటన సోమవారం చోటు చేసుకుంది. గత వారం రోజులుగా ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలతో పాఠశాల పైకప్పు పూర్తిగా తడిసి, సిమెంట్ పెచ్చులూడి కింద పడి ఉంటాయని నాలుగో తరగతి క్లాస్ టీచర్ సూర్య నారాయణ తెలిపారు. తమకు, తమ విద్యార్థులకు ఏమీ కాలేదని చెప్పారు. నాలుగో తరగతి చదువుతున్న టైసిన్ అనే విద్యార్థిని తలకు గాయాలు కాగా, హర్షిత అనే విద్యార్థిని చేతికి స్వల్ప గాయాలయ్యాయని తెలిపారు. గాయపడిన విద్యార్థుల తల్లిదండ్రులను పిలిపించి వారి ఎదురుగానే విద్యార్థులకు పాఠశాలలోనే ప్రథమ చికిత్స చేయించామన్నారు. సిమెంట్ పెచ్చులూడడంతో విద్యార్థులను పాఠశాల ఆవరణలోనే కూర్చోబెట్టి పాఠాలు బోధిస్తున్నామని తెలిపారు. తమ పాఠశాలలో 302 మంది విద్యార్థులు చదువుతున్నారన్నారు. ఆరు గదులు ఉండగా ఓ గదిలో పాఠశాలకు సంబంధించిన మెటీరియల్ ఉందని చెప్పారు. ఆ గదిని రేపు శుభ్రం చేయించి తరగతి గదులకు ఉపయోగించుకుంటామని తెలిపారు.

పెచ్చులూడిన పాఠశాల పై కప్పు

సూగూరులో పిచ్చి కుక్క స్వైరవిహారం

- ముగ్గురు పిల్లలకు గాయాలు

ప్రజాశక్తి - మంత్రాలయం

మండలంలోని సూగూరు గ్రామంలో పిచ్చి కుక్క స్వైరవిహారం చేసి ముగ్గురు పిల్లలను కరిచింది. గ్రామానికి చెందిన బెస్త మస్తాన్ కుమారుడు ప్రమోద్, కురువ దేవరనాగుడు కుమార్తె దివ్య, బుజ్జి కుమారుడు ప్రణీత్‌లు ఆదివారం పాఠశాలలకు సెలవు కావడంతో ఇంటి ముందు ఆడుకుంటుండగా ఒక్కసారిగా పిచ్చి కుక్క దాడి చేసిందని సోమవారం తల్లిదండ్రులు తెలిపారు. ప్రమోద్ చేతిపై దాడి చేసి కరవడంతో గాయాలయ్యాయి. దివ్య చేతిని కరిచింది. ప్రణీత్ ముఖంపై దాడి చేయడంతో గాయాలయ్యాయి. స్థానికులు, తల్లిదండ్రులు పిచ్చికుక్కను చంపినట్లు తెలిపారు. గాయపడిన పిల్లలను చికిత్స కోసం ఎమ్మిగనూరు ప్రభుత్వాస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ ఘటనతో పాఠశాలకు వెళ్లేందుకు పిల్లలు భయపడుతున్నారు. గ్రామంలో కుక్కలు ఎక్కువగా ఉన్నాయని, వాటిని గ్రామంలో లేకుండా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు, విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

- వైద్య సిబ్బంది
- పెద్దహరివాణంలో ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి-ఆదోనిరూరల్

గ్రామంలో ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని పెద్దహరివాణం పిహెచ్‌సి వైద్యులు అమ్రాన్ సూచించారు. సోమవారం మండలంలోని పెద్దహరివాణం గ్రామంలో ఉన్న శ్రీగర్జిలింగస్వామి దేవస్థానం ఆలయ ఆవరణంలో వైద్యులు అమ్రాన్ ఆదేశాల మేరకు వైద్య శిబిరం నిర్వహించినట్లు ఎఎన్ఎంలు పుష్పలత, లక్ష్మి, ఎంఎల్‌హెచ్‌పి కృష్ణవేణి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. వర్షాకాలంలో వాతావరణంలో చోటుచేసుకునే మార్పుల ఫలితంగా సీజనల్ వ్యాధులైన మలేరియా, డెంగీ, టైఫాయిడ్, చికున్ గున్యా వంటి వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని తెలిపారు. అలాగే విషజ్వరాలు ప్రబలే అవకాశం అధికంగా ఉంటుందని చెప్పారు. ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం, కాచి వడబోసిన నీటిని తాగడం మంచిదని సూచించారు.

గ్రామంలో కళ్లకలక (పింక్-ఐ) కేసులు

గ్రామస్తులకు మందులు పంపిణీ చేస్తున్న వైద్య సిబ్బంది

వైద్య శిబిరంలో భాగంగా గ్రామంలో సుమారు 20 మందికి కళ్లకలక గుర్తించామని, వారికి మందులు, చుక్క మందులు (సిరప్) అందించామని తెలిపారు. కళ్లకలక వైరల్, బ్యాక్టీరియల్ ఇన్ఫెక్షన్లు, అలర్జీల వల్ల వస్తుందని వివరించారు. ఇది అంటువ్యాధి అని, వ్యాధి సోకిన వ్యక్తి ఇతరులకు దూరంగా ఉంటూ తరచూ చేతులను శుభ్రం చేసుకోవాలని సూచించారు. కళ్లను తాకవద్దని, వ్యక్తిగత వస్తువులను ఇతరులతో పంచుకోవద్దని స్పష్టం చేశారు. పిల్లలు, వృద్ధుల విషయంలో జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. గ్రామస్తులకు మందులతో పాటు, రక్త పరీక్షలు చేసి, గ్రామంలోని పురవీధుల్లో గ్రామ స్వచ్ఛ సిబ్బందితో కలిసి బ్లీచింగ్ పౌడర్ చల్లించారు. ఆశావర్కర్లు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న షాకీర్

మహా పాదయాత్రను జయప్రదం చేయండి : సిపిఎం

ప్రజాశక్తి-ఆలూరు

జిల్లా సమగ్రాభివృద్ధి కోసం ఈనెల 2 నుంచి 7 వరకు ఆదోని నుంచి కర్నూలు వరకు వందలాది మందితో సిపిఎం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మహా పాదయాత్రను జయప్రదం చేయాలని సిపిఎం మండల కార్యదర్శి షాకీర్ కోరారు. సోమవారం జ్యోతిబసు భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆలూరు నియోజకవర్గం కర్నూలు జిల్లాలో అత్యంత వెనుకబడిన ప్రాంతమని తెలిపారు. వేదవతి, నగరడోన రిజర్వాయర్ల నిర్మాణం పూర్తయితే రైతులకు సాగు, తాగునీరు అందించవచ్చని చెప్పారు. జింకల నుంచి పంటలను రక్షించడానికి జింకల పార్కు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ సమస్యలపై ఏళ్ల తరబడి వామపక్షాలు, ప్రజా సంఘాలు, రైతులు, ప్రజలు మొరపెట్టుకుంటున్నా ప్రభుత్వాలు కాలయాపన చేస్తున్నాయని విమర్శించారు. సిపిఎం తాలూకా నాయకులు నారాయణ స్వామి, ఈరన్న, మైనా పాల్గొన్నారు.

హామీలను నెరవేర్చిన సిఎం జగన్

- సొసైటీ ఛైర్మన్ గోవర్ధన

వైసిపి జెండాను ఆవిష్కరిస్తున్న సొసైటీ ఛైర్మన్ గోవర్ధన

ప్రజాశక్తి - ఆస్పరి

నవరత్నాల్లో భాగంగా ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని సొసైటీ ఛైర్మన్ గోవర్ధన తెలిపారు. సోమవారం మండలంలోని అట్టేకల్ మేజర్ పంచాయతీ ఐనేకల్లు గ్రామంలో వైసిపి జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. వాలంటీరు, సచివాలయ వ్యవస్థతో ప్రజల ఇంటి ముందుకే పరిపాలన అందిస్తున్నారని తెలిపారు. రాబోయే 2024 ఎన్నికల్లో వైసిపి మళ్లీ విజయం సాధించి, ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి గెలుస్తారని ధీమా వ్యక్తం చేశారు. ఆలూరు నియోజకవర్గంలో గుమ్మనూరు జయరామ్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. అనంతరం కేక్ కట్ చేసి అందరికీ పంచి పెట్టారు. వైసిపి మండల కన్వీనర్ పెద్దయ్య, సీనియర్ నాయకులు హనుమంతు రెడ్డి, నాయకులు గోవిందు, గుర్రప్ప, గోవిందరాజులు, రంగస్వామి, శేషప్ప, బాలకృష్ణ, శివ, శేఖర్, లాలు, మహానంది, మల్లికార్జున, సుధాకర్, హరి, నాగరాజు, తిమ్మప్ప పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించండి : ఎస్‌టియు

ప్రజాశక్తి - ఆదోని

ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఎస్‌టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తిమ్మన్నకు వినతిపత్రం అందజేసి కోరినట్లు నాయకులు నాగరాజు, వీరచంద్ర యాదవ్ తెలిపారు. సోమవారం జిల్లా ఎస్‌టియు ప్రాంతీయ కార్యాలయంలో జిల్లా ప్రథమ కార్యవర్గ సమావేశం జరిగింది. జిల్లా అధ్యక్షులు గోకారి, నాయకులు రామ్మోహన్ రెడ్డి, షఫీ, దేవదాసు, ముదాసిర్, నాగరాజు, జాన్, శ్రీనివాసులు ఉన్నారు.

'అమ్మఒడి-ప్రేమబడి' పుస్తకావిష్కరణ

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు రూరల్

కంబదహాళ్ ప్రాథమికోన్నత పాఠశాలలో గణితోపాధ్యాయులుగా పని చేస్తున్న బాలసాహిత్యవేత్త, బాలబంధు గద్వాల సోమన్న రచించిన 'అమ్మ ఒడి-ప్రేమ బడి' బాలగేయాల సంపుటిని సోమవారం ఆవిష్కరించారు. 'గురు సహస్రావధాని కడిమిళ్ల వరప్రసాద్, పెన్మెత్స సత్యనారాయణ, పొన్నాడ సుబ్రమణ్యం చేతుల మీదుగా పశ్చిమగోదావరి జిల్లాలో నరసాపురంలోని అల్లూరి సత్యనారాయణరాజు సాంస్కృతిక కేంద్రంలో ఆవిష్కరించారు. ఈ పుస్తకాన్ని పెన్మెత్స సత్యనారాయణ రాజు దంపతులకు 'అంకితం' చేశారు. అనంతరం సోమన్నను సన్మానించారు. కవులు, ఉపాధ్యాయులు చక్రావధానుల రెడ్డప్ప ధవేజి, డాక్టర్ చినమిల్లి సత్యనారాయణ, షేక్ సిలార్ సాహెబ్, మంకు శ్రీను, గాదిరాజు రంగరాజు, గిడుగు శ్రీనివాసరావు పాల్గొన్నారు. సోమవారం గ్రామస్తులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు సోమన్నను అభినందించారు.

శ్రీమఠం హుండీ లెక్కింపు పూర్తి

- 34 రోజుల ఆదాయం రూ.3,76,67,469

ప్రజాశక్తి - మంత్రాలయం

ప్రముఖ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రమైన శ్రీరాఘవేంద్రస్వామి మఠం హుండీ ఆదాయం లెక్కింపు ప్రక్రియ పూర్తయినట్లు శ్రీమఠం మేనేజర్ ఎస్.కె.శ్రీనివాసరావు తెలిపారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. రాఘవేంద్ర స్వామి దర్శనార్థమై దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి మంత్రాలయం వచ్చిన భక్తులు హుండీలో వేసిన 34 రోజుల ఆదాయాన్ని లెక్కించినట్లు తెలిపారు. నగదు రూపంలో రూ.3,76,67,469, బంగారం 99 గ్రాములు, వెండి 940 గ్రాములు వచ్చినట్లు పేర్కొన్నారు. దేవదాయ శాఖ అధికారులు, శ్రీమఠం అధికారులు, సేవాదారుల సమక్షంలో హుండీ లెక్కించినట్లు తెలిపారు.

'చలో విజయవాడ'ను జయప్రదం చేయండి : రైతుసంఘం

దేవనకొండ : ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం ఆధ్వర్యంలో ఈనెల 7న చేపట్టే 'చలో విజయవాడ'ను జయప్రదం చేయాలని రైతుసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జగన్నాథం కోరారు. సోమవారం సిపిఐ కార్యాలయంలో రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఎం.జగదీష్ ఆధ్వర్యంలో జరిగిన రైతు సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మద్దిలేటి శెట్టి, శివశంకర్, రైతు సంఘం నాయకులు నరసింహులు, ఈరన్న, కౌలుట్ల, బజారి, రైతులు పాల్గొన్నారు.

మణిపూర్‌లో క్రైస్తవులపై దాడులు అరికట్టాలి

- ఆదోనిలో క్రైస్తవుల భారీ శాంతి ర్యాలీ
-160 అడుగుల జాతీయ జెండాతో ప్రదర్శన

ప్రజాశక్తి - ఆదోని

మణిపూర్ రాష్ట్రంలో క్రైస్తవులపై దాడులను అరికట్టాలని ఆదోని క్రైస్తవ ఐక్యవేదిక పాస్టర్లు ఆనంద్ రాజు, బెనర్జీ రాజు, రెవరెండ్ పాస్టర్ భాస్కర్ బాబు, రెవరెండ్ డేనియల్ ప్రేమ్ కుమార్, ఫాదర్ కోలా విజయరాజు, ఎంఎస్.రావు, ఎజ్రా శ్రీధర్, జోసెఫ్ విక్లిఫ్ డిమాండ్ చేశారు. సోమవారం ఆదోనిలో క్రైస్తవులు, ప్రజాసంఘాలు, రాజకీయ పార్టీ నాయకులతో కలిసి భారీ శాంతి ర్యాలీ నిర్వహించారు. కొత్తబస్టాండ్ రహదారిలోని ఆర్‌సిఎం చర్చి నుంచి జాతీయ జెండాలు చేత పట్టుకొని మణిపూర్‌లో శాంతిని నెలకొల్పాలంటూ 160 అడుగుల జాతీయ జెండాతో ప్రదర్శన చేపట్టారు. అక్కడి నుంచి వైఎంజి సర్కిల్, భీమాస్ సర్కిల్ మీదుగా రైల్వే స్టేషన్ రోడ్డు నుంచి సబ్ కలెక్టర్ కార్యాలయం వద్దకు చేరుకొని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. భారతదేశం మహిళలను గౌరవించే దేశమని, కొందరు మతోన్మాదులు మణిపూర్‌లో కుకీ తెగకు చెందిన గిరిజన మహిళలపై అత్యాచారం చేసి నగ్నంగా ఊరేగించడం సిగ్గుచేటని మండిపడ్డారు. వేల చర్చిలను తగులబెట్టి, ఇళ్లను ధ్వంసం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. 80 రోజులుగా అక్కడ మారణహోమాన్ని తలపిస్తున్న కేంద్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. బిజెపి ప్రభుత్వ ప్రోద్బలంతోనే అక్కడ గిరిజన మహిళలపై అత్యాచారాలకు పాల్పడ్డారని తెలిపారు. రాష్ట్రపతి, ప్రధానమంత్రి జోక్యం చేసుకోవాలని కోరారు. వెంటనే బాధ్యులైన వారిపై కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. అక్కడ శాంతిని నెలకొల్పి వారికి భద్రత కల్పించాలని కోరారు. అనంతరం సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. వైసిపి నాయకులు జయమనోజ్ రెడ్డి, చంద్రకాంత్ రెడ్డి, సన్నీ, రఘునాథ్ రెడ్డి, ఈరన్న, టిడిపి నాయకులు అయ్యన్న, మల్లికార్జున, కాంగ్రెస్ పార్టీ నాయకులు దేవిశెట్టి ప్రకాష్, సిపిఐ నాయకులు అజయ్ బాబు, వీరేష్, సిపిఎం నాయకులు లక్ష్మన్న, లింగన్న, గోపాల్, వీరారెడ్డి, జనసేన నాయకులు తాహెర్ వలీ, మైనార్టీ నాయకులు నూర్ అహ్మద్, బీఎస్పీ నాయకులు శాంత కుమార్, బిఆర్ఎస్ నాయకులు ఫయాజ్, డేవిడ్, రాయనగర్ రమేష్, కపటి డేవిడ్ మరి కొంతమంది క్రైస్తవుల ర్యాలీకి మద్దతు తెలిపారు. నాయకులు సునీల్ రాజ్ కుమార్, అమల్‌నాథ్, సుధాకర్, లూర్ధయ, థామస్, చెన్నయ్య, పాస్టర్లు ఆశీర్వాదం, నీలాంబరం, శాంతన్న, బర్న బాస్, నీలాంబరం, తిమోతి, మహిళ నాయకులు సుజ్ఞానమ్మ, శ్రీలక్ష్మి, శివమ్మ, సంగటి విజయకుమారి, వెంకటమ్మ పాల్గొన్నారు. **గోనెగండ్ల**లో దళిత, క్రైస్తవులు శాంతి ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ సంత మార్కెట్ నుంచి పెద్దకట్ట, గంజిహల్లి రోడ్డు, బస్టాండ్, స్టేట్ బ్యాంకు మీదుగా తహశీల్దార్ కార్యాలయం వరకు సాగింది. అనంతరం తహశీల్దార్ వేణుగోపాల్‌కు, ఎంపిడిఒ నగేష్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు దేవసహాయం, బీఎస్పీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్రన్న, కార్యవర్గ సభ్యులు వై.నగేష్, ముస్లిం, మైనారిటీ నాయకులు మాబు వలీ, గాజుల ఉస్మాన్, బాష మాట్లాడారు. మణిపూర్ రాష్ట్రంలో ఒక తెగకు చెందిన వారిపై మరో తెగవారు అమానుష దాడులు, గృహ దహనాలు, అత్యాచారాలు, చివరకు మహిళలను నగ్నంగా ఊరేగించి హతమార్చే దారుణాలకు ఒడిగట్టుతోందని తెలిపారు. తగిన చర్యలు తీసుకొని నియంత్రించాల్సిన ప్రధాని నరేంద్ర మోడీ, హోంమంత్రి అమిత్ షా, మణిపూర్ ముఖ్యమంత్రి బిరెన్ సింగ్ చోద్యం చూడడం సిగ్గుచేటని విమర్శించారు. ఆ ఘటనలపై 'సిట్' ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. మణిపూర్ ముఖ్యమంత్రిని బర్తరఫ్ చేసి బాధిత కుకి తెగకు చెందిన మహిళల కుటుంబాలకు న్యాయం చేసి వారికి భరోసా కల్పించే విధంగా తగినచర్యలు చేపట్టాలని తెలిపారు. గోనెగండ్ల సర్పంచి హైమావతి, అడ్వకేట్ వెంకటేశ్వర్లు, పాస్టర్ ప్రసంగి, కెవిపిఎస్ నాయకులు కరుణాకర్, ముస్లిం, మైనార్టీ నాయకులు హాజీ జలీల్, బగిలి రఫీ, మదీన పాల్గొన్నారు. **పెద్దకడబూరు**లో దళిత, క్రైస్తవుల ఆధ్వర్యంలో శాంతి ర్యాలీ నిర్వహించారు. స్థానిక సబ్ స్టేషన్ నుంచి తహశీల్దార్ కార్యాలయం వరకు ప్లకార్డులు చేత పట్టుకొని ర్యాలీ నిర్వహించారు. అనంతరం పాస్టర్ మనోహర్ బాబు, ఫాదర్ సంజీవరావు మాట్లాడారు. మణిపూర్ రాష్ట్రంలో క్రైస్తవులపై, ప్రార్థన మందిరాలపై మైతి తెగకు చెందిన వారు హింసకాండ సాగిస్తున్నా మత పెద్దలు ఏలియా, ఏసేపు, బొగ్గుల తిక్కన్న, సిపిఎం మండల కార్యదర్శి తిక్కన్న, పరమేష్, సిఐటియు నాయకులు ఈరన్న పాల్గొన్నారు.

ఆదోనిలో ర్యాలీ నిర్వహిస్తున్న క్రైస్తవులు

గోనెగండ్లలో మాట్లాడుతున్న నాయకులు

పెద్దకడబూరులో మాట్లాడుతున్న నాయకులు

ప్రభుత్వ లబ్ధి పత్రాలను అందిస్తున్న జగన్మోహన్ రెడ్డి

ప్రజా సంక్షేమమే ధ్యేయం

- వైసిపి సీనియర్ నాయకులు జగన్మోహన్ రెడ్డి

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

ప్రజా సంక్షేమమే వైసిపి ప్రధాన ధ్యేయమని వైసిపి సీనియర్ నాయకులు ఎర్రకోట జగన్మోహన్ రెడ్డి తెలిపారు. సోమవారం పట్టణంలోని 22వ వార్డులో మూడోరోజు 'గడపగడపకు మన ప్రభుత్వం' నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న పథకాలను, వాటి ద్వారా పొందిన లబ్ధిని వివరించారు. వార్డు పరిధిలోని కొన్ని వీధుల్లో సిసి రోడ్లు, డ్రెయినేజీలు, తదితర సౌకర్యాలు కల్పించాలని ప్రజలు ఆయన దృష్టికి ప్రజలు తెచ్చారు. సమస్యలను పరిష్కరించాలని మున్సిపల్ అధికారులను ఆయన ఆదేశించారు. అనంతరం ఆయన మాట్లాడారు. ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చి ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలన సాగిస్తున్నారని తెలిపారు. ప్రస్తుతం అన్ని వార్డుల్లో ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవరెడ్డి సహకారంతో అభివృద్ధి పనులు వేగవంతంగా జరుగుతున్నాయని చెప్పారు. పట్టణంలోని అన్ని వార్డులను అభివృద్ధి చేయాలనే సంకల్పంతో ప్రణాళిక ప్రకారం సిసి రోడ్లు, డ్రెయినేజీల నిర్మాణాలను చేపడుతున్నామని తెలిపారు.

తెర్నేకల్లులో భూ సమగ్ర సర్వే ప్రారంభం

ప్రజాశక్తి - దేవనకొండ

మండలంలోని తెర్నేకల్ గ్రామంలో 'వైఎస్ఆర్ జగనన్న శాశ్వత భూహక్కు, భూరక్ష'లో భాగంగా భూ సమగ్ర సర్వేను సోమవారం సర్పంచి అరుణ్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రతి రైతూ పొలాన్ని రీ సర్వే చేసి శాశ్వత హక్కు కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఉప సర్పంచి భర్త బెల్ ఈరన్న, ఎంపిటిసి నామాల శ్రీను, గ్రామ పెద్ద కొత్త కాపు మధుసూదన్ రెడ్డి, సచివాలయ కన్వీనర్లు వాల్మీకి రాఘవేంద్ర, చాప ఈరన్న, విఆర్ఒ మునీర్ బాషా, సర్వేయర్లు సునీత, పద్మ, వైసిపి నాయకులు లింగన్న, తిమ్మప్ప పాల్గొన్నారు.

సర్వేను ప్రారంభిస్తున్న సర్పంచి అరుణ్ కుమార్

రాయలసీమ ద్రోహి జగన్

- టిడిపి మాజీ ఇన్‌ఛార్జి గుడిసె కృష్ణమ్మ

ప్రజాశక్తి - ఆదోని

సాగునీటి ప్రాజెక్టుల విషయంలో మాట తప్పి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాయలసీమకు ద్రోహం చేశారని టిడిపి మాజీ ఇన్‌ఛార్జి, ఫుడ్ కమిషన్ మాజీ సభ్యులు గుడిసె కృష్ణమ్మ విమర్శించారు. సోమవారం ఆమె విలేకరులతో మాట్లాడారు. ఒక్క జిఒతో సీమలో 102 ప్రాజెక్టుల పనులు రద్దు చేశారన్నారు. సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణానికి టిడిపి ఐదేళ్లలో (2014-2019) రూ.68,293 కోట్లు ఖర్చు పెడితే, వైసిపి నాలుగేళ్లలో రూ.22,165 కోట్లు మాత్రమే ఖర్చు చేశారని తెలిపారు. మొత్తం బడ్జెట్‌లో టిడిపి ప్రభుత్వం 9.63 శాతం నిధులను సాగునీటి రంగానికి ఖర్చుపెడితే, వైసిపి ప్రభుత్వం మాత్రం 2.35 శాతమే ఖర్చు పెట్టిందన్నారు. రాయలసీమలో ప్రాజెక్టుల నిర్మాణానికి టిడిపి ప్రభుత్వం 2014-19లో రూ.8,291 కోట్లు ఖర్చు పెట్టిందని తెలిపారు. నీరు-ప్రగతి కార్యక్రమం కింద రూ.480 కోట్లు మొత్తం కలిపి ఐదేళ్లలో రూ.12,441 కోట్లు ఖర్చు పెట్టిందన్నారు. తెలుగుగంగ ప్రాజెక్టు నిర్మాణానికి టిడిపి ప్రభుత్వం 2014-19లో రూ.54 కోట్లు ఖర్చు పెడితే జగన్ ప్రభుత్వం రూ.383 కోట్లు ఖర్చు పెట్టిందన్నారు. హంద్రీనీవాకు టిడిపి ప్రభుత్వంలో రూ.4,182 కోట్లు ఖర్చు పెట్టినట్లు తెలిపారు. వైసిపి ప్రభుత్వం కేవలం రూ.515 కోట్లు ఖర్చు పెట్టినట్లు చెప్పారు. టిడిపి హయాంలో ఫేస్-1 కింద 84 శాతం పనులు జరిగితే, ఫేస్-2లో 75 శాతం పనులు జరిగాయన్నారు. గొల్లపల్లి రిజర్వాయర్‌కు నీటిని తరలించడం వల్ల అక్కడ కియా పరిశ్రమ వచ్చిందని తెలిపారు. నరాల ప్రాజెక్టును పూర్తి చేసి కుప్పం, రామకుప్పం వరకు నీటిని తరలించిందని చెప్పారు. గండికోట ప్రాజెక్టు కోసం భూసేకరణ చేసి పులివెందుల వరకు నీరిచ్చినట్లు తెలిపారు. జగన్ ప్రభుత్వం 198 ప్రాజెక్టులకు సంబంధించిన టెండర్లు మొత్తాన్ని ప్రీక్లోజర్ చేసిందని చెప్పారు. రాయలసీమలోని 102 ప్రాజెక్టుల పనులు ఆపేసి కాంట్రాక్టు సంస్థలకు బ్యాంక్ గ్యారంటీలు వెనక్కి ఇచ్చేశారన్నారు. రాష్ట్ర చరిత్రలో రాయలసీమకు ఏ ముఖ్యమంత్రి చేయనంత ద్రోహం జగన్మోహన్ రెడ్డి చేశారని విమర్శించారు. 'జగన్ పోవాలి. సీమలో సిరులు పండాలి' అనేదే నిజమని, కరువు ప్రాంతాన్ని కరువు ప్రాంతంగా చూడకుండా కులాలు, మతాలు, ప్రాంతాల మధ్య విద్వేషాలు రాజేస్తున్నారని తెలిపారు.

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ మనజీర్ జిలానీ సామూన్

'కడప ఉక్కు' ఏర్పాటు చేయాలి

- సిపిఎం జిల్లా కార్యదర్శి టి.రమేష్ కుమార్
- కలెక్టరేట్ ఎదుట భారీ ధర్నా

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

ఎన్నికల ముందు జగన్ మోహన్ రెడ్డి పాదయాత్రలో ఇచ్చిన హామీలో భాగంగా కడప ఉక్కు పరిశ్రమను ఏర్పాటు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి టి.రమేష్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కడప ఉక్కు పరిశ్రమను ఏర్పాటు చేయాలని కోరుతూ సిపిఎం ఆధ్వర్యంలో సోమవారం స్థానిక కలెక్టరేట్ ముందు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు సిపిఎం పట్టణ కార్యదర్శి పుల్లా నరసింహులు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా టి.రమేష్ కుమార్ మాట్లాడుతూ కడప ఉక్కు పరిశ్రమ లాభదాయకం కాదని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి నితియానందరాయి ఎపి పార్లమెంటు సభ్యులకు రాతపూర్వకంగా చెప్పారని, కారణం స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా అధ్యయనం చేసి నివేదిక ఇచ్చిందని, అందువల్ల కడప ఉక్కు పరిశ్రమ స్థాపించడం సాధ్యం కాదని బిజెపి ప్రభుత్వం ప్రకటించడం సిగ్గుచేటన్నారు. రాష్ట్ర విభజన నేపథ్యంలో కడపలో ఉక్కు ఫ్యాక్టరీ నిర్మిస్తామని పార్లమెంట్ సాక్షిగా చెప్పిన ప్రభుత్వం నేడు మాట మార్చడం పద్ధతి కాదన్నారు. బిజెపి రాష్ట్ర శాఖ కూడా రాయలసీమ డిక్లరేషన్ పేరుతో సీమకు ఉక్కు ఫ్యాక్టరీ సాధిస్తామని చెప్పారని, నేడు ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటు చేయకుండా సీమ నిరుద్యోగ యువత ఆశలపై నీళ్లు చల్లారన్నారు. బిజెపికి మద్దతిస్తున్నటువంటి అధికార వైసిపి, ప్రతిపక్ష టిడిపి, జనసేన పార్టీలు ప్రశ్నించడంలో పూర్తిగా విఫలమయ్యాయని అన్నారు. 2007లో బ్రాహ్మిని స్టీల్ పరిశ్రమకు అప్పటి ముఖ్యమంత్రి రాజశేఖర రెడ్డి, 2018లో చంద్రబాబు నాయుడు రాయలసీమ స్టీల్ అథారిటీ కార్పొరేషన్ పేరుతో, 2019లో హైగ్రేడ్ స్టీల్ ప్లాంట్ పేరుతో ఒకసారి, 2023లో జెఎస్‌డబ్ల్యు కంపెనీ పేరుతో మరోసారి జగన్మోహన్ రెడ్డి శంకుస్థాపనలు చేశారని తెలిపారు. ప్రభుత్వానికి లాభదాయకం కానీ కడప ఉక్కు పరిశ్రమ ప్రైవేటు కంపెనీలకు ఎలా లాభదాయకమవుతుందని ప్రశ్నించారు. విభజన చట్టం ప్రకారం కడపలో ఉక్కు పరిశ్రమ, అనంతపురంలో కేంద్రీయ విశ్వ విద్యాలయం, బిహెచ్‌ఈఎల్ టెక్స్టైల్ పార్కులు, కర్నూల్లో 400 కోట్లతో రైల్వే కోచ్ నిర్మాణ పరిశ్రమ, నంద్యాలలో, డోన్‌లో మైనింగ్ ఇన్స్టిట్యూషన్, తిరుపతిలో కండలేరు ప్రాజెక్టు లాంటివి విభజన చట్టంలో ఉన్నా పది సంవత్సరాలు పూర్తయినా ఒక్క హామీ కూడా అమలు కాలేదన్నారు. దీనంతటికీ కారణం కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం విధానాలేనని అన్నారు. వెంటనే ప్రభుత్వ ఆధ్వరంలోనే కడప ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేసి, గనులు కేటాయించి రాయలసీమ ప్రాంత యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఉక్కు పరిశ్రమ సాధించేంతవరకు పోరాటం కొనసాగిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏసురత్నం, జిల్లా నాయకులు కెఎండి గౌస్, ఎస్.మస్తాన్వలి, రత్నమయ్య, నక్కి శ్రీకాంత్, నాయకులు డి.లక్ష్మణ్, రామచంద్రుడు, బాల వెంకట్, రామరాజు, నిరంజన్, భాస్కర్, మార్కు, సుబ్బారావు, కృష్ణ, హరి, సాయి తదితరులు పాల్గొన్నారు.

పంద్రాగస్టు వేడుకలపై ప్రత్యేక శ్రద్ధ

- జిల్లా కలెక్టర్ మనజీర్ జిలానీ సామూన్

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

ప్రజలందరిలో దేశభక్తి భావాలు కలిగేలా పంద్రాగస్టు వేడుకలు ఘనంగా పెద్ద ఎత్తున చేపట్టేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ మనజీర్ జిలానీ సామూన్ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని వైఎస్సార్ సెంటినరీ హాలులో పంద్రాగస్టు వేడుకల ఏర్పాట్లపై జిల్లా ఎస్పీ రఘువీర్ రెడ్డితో కలిసి కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఇప్పటి నుండే ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. వర్షపాతాన్ని దృష్టిలో ఉంచుకొని మైదానాన్ని ఆకర్షణీయ రీతిలో తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకోవాలని ఆర్అండ్‌బి అధికారులను ఆదేశించారు. జాతీయ పతాక ఆవిష్కరణ, సాయుధ దళాల మార్చ్ ఫాస్ట్, వేదిక, బ్యాక్ డ్రాప్, విఐపి సీటింగ్ తదితర ఏర్పాట్లపై ప్రత్యేక చొరవ చూపాలని ఆర్డీఓ, పోలీసు అధికారులను ఆదేశించారు. దేశభక్తి ఉట్టిపడేలా ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని డిఇఒను కలెక్టర్ ఆదేశించారు. వ్యవసాయం, డిఆర్‌డిఎ, హౌసింగ్, వైద్యం, డ్వామా తదితర అన్ని సంక్షేమ శాఖలు అభివృద్ధి కార్యక్రమాలపై ఏర్పాటు చేసే శకటాల ప్రదర్శన ఆకట్టుకునేలా ఉండాలన్నారు. ఆయా శాఖలు ఎగ్జిబిషన్ స్టాల్స్‌ను కూడా ఏర్పాటు చేయాలని సూచించారు. జిల్లా అభివృద్ధిపై విఐపి సందేశ బుక్‌లెట్‌ను సిద్ధం చేయాలని డిఐపిఆర్ఒను ఆదేశించారు.

స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో ప్రతి అధికారి తమ కార్యాలయ సిబ్బందితో తప్పనిసరిగా హాజరు కావాలన్నారు. ఆహ్వాన పత్రికలను ప్రోటోకాల్ ప్రకారం ముందుగానే పంపేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆర్డీవోను ఆదేశించారు. అత్యంత ఉత్తమ సేవలందించిన ఉద్యోగులకు ప్రశంసా పత్రాల జారీకి ఈ నెల 10వ తేదీలోగా జాబితా పంపాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో డిఆర్ఒ పుల్లయ్య, జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈఓ సుబ్బారెడ్డి, ఇతర జిల్లాధికారులు పాల్గొన్నారు.

తగ్గని టమోటా, మిరప ధర

ప్రజాశక్తి - రుద్రవరం

టమోటా, పచ్చిమిర్చి ధరలు రోజురోజుకు ఆకాశాన్నంటుతున్నాయి. సోమవారం రుద్రవరం సంత మార్కెట్లో కిలో టమోటా ధర రూ. 200 నుంచి 250, పచ్చిమిర్చి కిలో రూ.100 నుంచి రూ.120 ధరలు పలికారు. ఇతర కూరగాయల ధరలు కూడా రూ.100 పలుకుతుండడంతో వినియోగదారులు వాటిని కొనుగోలు చేయలేక బెంబేలెత్తుతున్నారు. కూరగాయల ధరలు విపరీతంగా పెరగడంతో వాటిని కొనుగోలు చేయడానికి కూడా వినియోగదారులు రాక సంత మార్కెట్ వెలవెలపోతుంది. గత వారం టమోటా రూ. 150, పచ్చిమిర్చి రూ.100 పలికిన రేట్లు ఈ వారం మరింత ఎక్కువ కావడంతో వినియోగదారులు కొనలేని పరిస్థితులు నెలకొన్నాయి. వర్షాలు తక్కువగా కురవడంతో పాటు రైతులు ఎక్కువ చోట్ల కూరగాయలు పండించకపోవడంతో ధరలు విపరీతంగా పెరిగాయని వ్యాపారులు చెబుతున్నారు. అధికారులు స్పందించి టమోటా, పచ్చిమిర్చి ధరలను తగ్గించేలా చర్యలు తీసుకోవాలని వినియోగదారులు కోరుతున్నారు.

ధరల పెరుగుదలతో వినియోగదారులు వెలవెలబోతున్న సంత మార్కెట్

నేడు చంద్రబాబు పర్యటన

- ఏర్పాట్లు పరిశీలించిన మాండ్ర శివానందరెడ్డి, మల్లెల రాజశేఖర్

ప్రజాశక్తి - పాములపాడు

నందికొట్కూరు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేడు మంగళవారం పర్యటించనున్నారు. ముందుగా నందికొట్కూరు పట్టణంలో రోడ్‌షోలో పాల్గొంటారు. అనంతరం పగిడ్యాల మండలం ముచ్చుమర్రి ఎత్తిపోతల పథకాన్ని సందర్శిస్తారు. ఆ తర్వాత పాములపాడు మండలం బాననచెర్ల క్రాస్ రెగ్యులేటర్‌ను పరిశీలించారు. అనంతరం మీడియా సమావేశంలో మాట్లాడారు. ఆ తర్వాత నంద్యాల మీదుగా కడప జిల్లాకు చేరుకుంటారు. చంద్రబాబు నాయుడు పర్యటన సందర్భంగా ఏర్పాట్లను నంద్యాల జిల్లా పార్లమెంట్ ఇన్చార్జి మాండ్ర శివానందరెడ్డి, జిల్లా అధ్యక్షులు మల్లెల రాజశేఖర్‌లు సోమవారం పరిశీలించారు. బానచర్ల క్రాస్ రెగ్యులేటర్ వద్ద సభా స్థలాన్ని వారు పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రాజెక్టులు పరిశీలించి ప్రభుత్వ పనితీరుపై మీడియా ముఖంగా మాట్లాడుతారని తెలిపారు. కార్యక్రమంలో నందికొట్కూరు టిడిపి పరిశీలకులు డి.మురళి, టిడిపి మండల కన్వీనర్ హరినాథ్ రెడ్డి, జూపాడుబంగ్లా మండల కన్వీనర్ వెంకటేశ్వర్లు యాదవ్, పాములపాడు మండల నాయకులు తిమ్మారెడ్డి, వెంకటేశ్వరరావు, గోవిందు, మధు, కృష్ణ, శివశంకర స్వామి, ఈశ్వర్ రెడ్డి, హరిప్రసాద్, సుంకన్న, లింగేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు

బానకచెర్ల క్రాస్ రెగ్యులేటర్ వద్ద పరిశీలిస్తున్న టిడిపి నాయకులు

నిలదీతల మధ్య కౌన్సిల్ సమావేశం

- అధికార, ప్రతిపక్ష కౌన్సిలర్ల వాదోపవాదనలు
- అధికారుల తీరుపై అసహనం

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

నంద్యాల మున్సిపల్ చైర్మన్ షేక్ మబున్నిసా అధ్యక్షతన కమిషనర్ రవిచంద్రా రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం జరిగిన మున్సిపల్ కౌన్సిల్ సమావేశం అభివృద్ధి పనులపై నిలదీతలతో సాగింది. వార్డుల్లో అభివృద్ధి పనులు జరగడం లేదని, మునిసిపల్ అధికారులు అనుసరిస్తున్న తీరుపై అధికార, ప్రతిపక్ష కౌన్సిలర్లు వాదనలు వినిపించారు. అధికార పార్టీ సభ్యులు సైతం తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. చివరకు 11 అంశాలకు ఆమోదముద్ర వేశారు. మున్సిపల్ రూములు తీసుకున్న వారు తప్పనిసరిగా సాల్వెన్సీ సర్టిఫికెట్ పొందుపరచాలని అజెండాలో ఉన్న విషయాన్ని సభ్యులకు తెలపగా వైస్ చైర్మన్ పాంషావలి అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ విషయంపై కమిషనర్ మాట్లాడుతూ ప్రభుత్వ జీవో ప్రకారం అజెండాలో పొందుపరిచామన్నారు. మున్సిపల్ రూముల వేలాలలో పాల్గొన్న వారు తప్పకుండా సాల్వెన్సీ సర్టిఫికెట్లు అందజేయాలని కౌన్సిలర్లు కోరారు. టెండర్ వేసుకుని పనులు చేయని కాంట్రాక్టర్లను బ్లాక్ లిస్టులో పెట్టాలన్నారు. ఇండిపెండెంట్ అభ్యర్థి ఖండే శ్యామ్ సుందర్ లాల్ మాట్లాడుతూ చెత్తను సేకరించే ట్రాక్టర్లు, ఆల్విన్ టక్కులు, మిని ఆటోలు ఎన్ని ఉన్నాయో తెలపాలని కోరారు. 12వ వార్డులో 18 నెలల క్రితం మూడు పనులకు టెంకాయ కొట్టారని, ఇంతవరకు ఎలాంటి పనులు చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అదికార కౌన్సిలర్లు తమ వార్డులలో కూడా పనులు జరగలేదని అసహనం వ్యక్తం చేశారు. ఈ విషయంపై చైర్మన్ మాబున్నిసా మాట్లాడుతూ అన్ని వార్డుల్లో పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో అసిస్టెంట్ కమిషనర్ వెంకటదాస్, ఎంఇ రమణమూర్తి, టౌన్ ప్లానింగ్ అధికారి రాణెమ్మ, హెల్త్ ఆఫీసర్ అంకిరెడ్డి, శానిటేషన్ సూపరైజర్ లక్ష్మినారాయణ, శివప్రసాద్ రెడ్డి, డీఈలు శ్రీనివాసులు రెడ్డి, మదు కుమార్, ఆర్ఓ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న చైర్మన్ మాబున్నిసా

కౌన్సిల్‌లో పాల్గొన్న అధికార, ప్రతిపక్ష కౌన్సిలర్లు

తహశీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న వీఆర్ఏల సంఘం నాయకులు

అర్హులైన వీఆర్ఎలకు ప్రమోషన్ ఇవ్వాలి

ప్రజాశక్తి - బనగానపల్లె

అర్హులైన వీఆర్ఏలకు ప్రమోషన్లు ఇవ్వాలని గ్రామ సేవకుల సంఘం జిల్లా అధ్యక్షులు ఎన్. నాగేష్ డిమాండ్ చేశారు. సోమవారం పట్టణంలోని మార్కెట్ యార్డ్ నుండి తహశీల్దార్ కార్యాలయం వరకు వీఆర్ఏలు తమ సమస్యలను పరిష్కరించాలని ర్యాలీ నిర్వహించారు. తహసిల్దార్ వెంకటేశ్వర్లుకు వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన వీఆర్ఏలకు అటెండర్, వాచ్మెన్, వీఆర్వోలుగా ప్రమోషన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. నామిని వీఆర్ఎలను రెగ్యులర్ చేయాలన్నారు. పే స్కేల్, మూడు సెంట్లు స్థలం ఇచ్చి పక్కా గృహాలు నిర్మించి ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో గ్రామ సేవకుల సంఘం మండల అధ్యక్షులు బాలుడు, నాయకులు మద్దిలేటి, షరీఫ్, హుస్సేని నాయక్, నాగమ్మ, సుబ్బలక్ష్మమ్మ, సుభాషిణి, సాలన్న, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

అర్జీల పరిష్కారానికి చర్యలు : తహశీల్దార్

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

స్పందన కార్యక్రమంలో వచ్చిన అర్జీలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తహశీల్దార్ హరినాధరావు తెలిపారు. సోమవారం పట్టణంలోని మండల రెవెన్యూ కార్యాలయంలో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో తాహసిల్దార్ ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చిన అర్జీలను పరిశీలన చేసి ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో సివిల్ సప్లై డిప్యూటీ తహశీల్దార్ సోమశేఖర్ రెడ్డి పాల్గొన్నారు. అలాగే పురపాలక సంఘ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ ఏవి రమేష్ బాబు స్పందన కార్యక్రమం నిర్వహించి ప్రజల నుండి వచ్చిన పలు అర్జీలను స్వీకరించారు.

స్పందన కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు

మధ్యాహ్న భోజనం పథకానికి బడ్జెట్ పెంచాలి

- సిఐటియు, మధ్యాహ్న భోజన కార్మిక సంఘం

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

మధ్యాహ్న భోజనం పథకం నిర్వహణకు బడ్జెట్ పెంచాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు వి.యేసురత్నం, జిల్లా సహాయ కార్యదర్శి బాల వెంకట్, మధ్యాహ్నం భోజన కార్మికుల సంఘం జిల్లా కార్యదర్శి గ్రేసమ్మలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సోమవారం డిఇఒ సుధాకర్ రెడ్డికి వారు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మధ్యాహ్న భోజనం పథకంలో 20 సంవత్సరాల నుండి పని చేస్తున్న కార్మికులకు గుర్తింపుకార్డులు, కనీస వేతనం రూ. 10 వేలు ఇవ్వాలని, ప్రతి నెలా 5వ తేదీ లోపు వేతనాలు చెల్లించాలని, 12 నెలలకు వేతనాలు ఇవ్వాలని, మార్కెట్లో పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మెనూ పెంచాలని డిమాండ్ చేశారు. కార్మికులకు ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలన్నారు. ప్రభుత్వమే గ్యాస్ సరఫరా చేయాలన్నారు. సామాజిక భద్రత సౌకర్యాలు కల్పించాలని, ప్రయివేటు సంస్థలకు మధ్యాహ్న భోజన పథకాన్ని అప్పగించరాదని, మంచినీరు, వంట షెడ్డు, వంట పాత్రలు, గ్యాస్ స్టవ్ ప్రభుత్వమే ఇవ్వాలని, సంవత్సరానికి రెండు జతల యూనిఫారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాజకీయ వేధింపులు, తొలగింపులు లేకుండా చూడాలని కోరారు. రాగి జావ తయారు చేయడానికి వంట పాత్రలు ప్రభుత్వమే ఇవ్వాలన్నారు. పాడైపోయిన కోడిగుడ్లు సరఫరా చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని, కాంట్రాక్టర్‌ను బ్లాక్ లిస్టులో పెట్టాలని కోరారు. కార్యక్రమంలో సిఐటియు పాణ్యం మండల కార్యదర్శి భాస్కర్, మధ్యాహ్న భోజన కార్మికులు నాగేశ్వరమ్మ, రుక్మిణి, ముబారక్ బి, అహమ్మద్ బి, సురేంద్ర, వెంకటేశ్వర నాయక్, రామచంద్రుడు తదితరులు పాల్గొన్నారు.

డిఇఒకు వినతిపత్రం ఇస్తున్న సిఐటియు, మధ్యాహ్న భోజన కార్మిక సంఘం నాయకులు

శివానందరెడ్డిని ఏమీ చేయలేరు..

- మాండ్రను విమర్శించే స్థాయి లబ్బికి లేదు
- అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించం
- నమ్మకద్రోహానికి మారుపేరు లబ్బి వెంకటస్వామి
- టిడిపి నందికొట్కూరు ఇన్‌ఛార్జి జయసూర్య

ప్రజాశక్తి - నందికొట్కూరు

టిడిపి నంద్యాల పార్లమెంట్ అధ్యక్షులు మాండ్ర శివానందరెడ్డిని ఏమీ చేయలేరని, అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని మాజీ ఎమ్మెల్యే లబ్బి వెంకటస్వామిపై టిడిపి నందికొట్కూరు అసెంబ్లీ ఇన్‌ఛార్జి జయసూర్య ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం పట్టణంలోని టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాజీ ఎమ్మెల్యే లబ్బీ వెంకటస్వామి టిడిపి నేత మాండ్ర శివానందరెడ్డిపై చేసిన ఆరోపణలను తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ నేతలు మాండ్ర శివనందారెడ్డి, గౌరు వెంకట్ రెడ్డిల సహకారంతో లబ్బి వెంకటస్వామి ఎమ్మెల్యేగా గెలుపొందారని, కానీ నేడు వారిపైనే విమర్శలు చేయడం ఆయన నీతిమాలిన రాజకీయాలకు నిదర్శనమని అన్నారు. తమ అభిమాన నేత మాండ్ర శివానంద రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించమంటూ హెచ్చరించారు. చేసిన మేలు మరిచిపోయే వ్యక్తి, నమ్మకద్రోహానికి నిలువుటద్దం లబ్బి వెంకటస్వామి అని విమర్శించారు. అలాంటి వ్యక్తిని ప్రజలు నమ్మే పరిస్థితి లేదని, ఆయన వైయస్సార్ కుటుంబానికి తీవ్ర అన్యాయం చేశారని, మళ్లీ వైసిపి తరపున మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందని ఎద్దేవా చేశారు. 'ప్రజా ప్రతినిధిగా పని చేసిన నువ్వు స్థాయి ఏదో తెలుసుకుని మాట్లాడాలి' అని హితవు పలికారు. అనంతరం టిడిపి నేతలు ఖాతా రమేష్ రెడ్డి, కాకరవాడ చిన్న వెంకటస్వామి, షకీల్ ఆహమ్మద్, పలుచాని మహేశ్వర్ రెడ్డిలు మాట్లాడుతూ టిడిపి నేత మాండ్ర శివానంద రెడ్డిపై మాజీ ఎమ్మెల్యే లబ్బి వెంకటస్వామి మాట్లాడిన పదజాలం సరైంది కాదని మండిపడ్డారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు గిరీశ్వర్ రెడ్డి, ముర్తుజావలి, పట్టణ అధ్యక్షులు భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న జయసూర్య

నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసిన ఏకైక నాయకుడు మాండ్ర

కొత్తపల్లి : తెలుగుదేశం పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును, నంద్యాల పార్లమెంటు అధ్యక్షులు మాండ్ర శివానందరెడ్డిని విమర్శించే స్థాయి మాజీ ఎమ్మెల్యే లబ్బి వెంకటస్వామికి లేదని టిడిపి మండల నాయకులు నాగశేషులు మండిపడ్డారు. కొత్తపల్లిలో వారు విలేకరులతో మాట్లాడారు. టిడిపి హయాంలో నందికొట్కూరు నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడిన తమ నాయకుడు మాండ్ర శివానందరెడ్డిపై తప్పుడు వ్యాఖ్యలు చేస్తే సహించే ప్రసక్తి లేదన్నారు. నందికొట్కూరు నియోజకవర్గాన్ని అభివద్ధి పథంలో నడిపిన ఏకైక నాయకుడు మాండ్ర శివానందరెడ్డి అని చెప్పారు. కొలనుభారతికి క్షేత్రంలో పూజల కోసం వచ్చిన లబ్బి వెంకటస్వామి రాజకీయ విమర్శలు చేయడం సరైంది కాదన్నారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఎదుటి వ్యక్తులను విమర్శలు చేస్తే ఎమ్మెల్యే సీటు వస్తుందన్న ఆశతో విమర్శించడం వారి విజ్ఞతను తెలియజేస్తుందన్నారు. వైసిపి ప్రభుత్వంలో నియోజకవర్గ అభివృద్ధి ఎక్కడ జరిగిందో చెప్పాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో వైసిపి నాయకుల దౌర్జన్యాలకు ప్రజలు భయ భ్రాంతులకు గురి కావాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. రాబోవు ఎన్నికల్లో వైసిపికి ప్రజలే బుద్ధి చెప్తారన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు శంకర్ తదితరులు పాల్గొన్నారు.

భూమి పూజ నిర్వహిస్తున్న నాయకులు బైరిబ్రహ్మం తదితరులు

సిసి రోడ్డు పనులు ప్రారంభం

ప్రజాశక్తి - రుద్రవరం

రుద్రవరంలోని బెస్త కాలనీలో సిసి రోడ్ల పనులను వైసిపి నాయకులు బైరి బ్రహ్మం, బైరి శ్రీహరి, పంచాయతీరాజ్ డిఇ నరసింహులు, ఏఈ వెంకట రాముడులు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో కాలనీలో రోడ్లు తగ్గులో ఉండడంతో నీరు నిల్వ చేరి ఇబ్బందులు పడుతున్నామని ఎమ్మెల్యే గంగుల బిజేంద్రరెడ్డి దృష్టికి ప్రజలు తీసుకువచ్చారన్నారు. ఎమ్మెల్యే వెంటనే స్పందించి సిసి రోడ్ల సమస్య పరిష్కరించాలని సర్పంచి బైరి విజయలక్ష్మికి, సంబంధిత శాఖ అధికారులకు సూచన చేశారన్నారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు సిసి రోడ్ల పనులు ప్రారంభించామన్నారు. రోడ్ల సమస్య వెంటనే పరిష్కరించడంతో ఎమ్మెల్యేకు, సర్పంచికి స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్లు అవినాష్, పవన్, ప్రవీణ్, వేద తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలకు బీరువా విరాళం

ప్రజాశక్తి - బనగానపల్లె

మండలంలోని పలుకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు పూర్వ విద్యార్థి బండారు సుధాకర్ యాదవ్ బీరువాను విరాళంగా వైసిపి యువజన విభాగం జిల్లా అధ్యక్షులు గుండం నాగేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో హెచ్ఎం గౌరీ శంకర్‌కు సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా గుండం నాగేశ్వర రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి పూర్వ విద్యార్థులు, గ్రామ పెద్దలు సహకరించాలన్నారు. పూర్వ విద్యార్థి పాఠశాలకు బీరువా విరాళంగా ఇవ్వడం హర్షనీయమన్నారు. కార్యక్రమంలో పాఠశాల కమిటీ చైర్మన్ శివరాముడు, ఉపాధ్యాయులు పరమేశ్వరుడు, శ్రీనివాసులు, ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పాఠశాలకు బీరువాను విరాళంగా ఇస్తున్న దృశ్యం

మాట్లాడుతున్న ఐటీడీఏ పీవో రవీంద్రారెడ్డి

ఆశ్రమ పాఠశాలను ప్రాజెక్ట్ అధికారి తనిఖీ

ప్రజాశక్తి - ఆత్మకూరు

శ్రీశైలం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి రవీంద్రారెడ్డి ఆత్మకూర్ మండలంలోని బైర్లూటి చెంచు గూడెంలోని బైర్లూటి గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలను సోమవారం నాడు ఆకస్మికతక తనిఖీ చేసారు. ఈ సందర్భంగా ఆయన రికార్డులను పరిశీలించి, సిలబస్, బోధన గురించి అడిగి తెలుసుకున్నారు. ఉత్తీర్ణత శాతం మెరుగుపరచడానికి ఉపాధ్యా యులు కృషి చేయాలని సూచించారు. విద్యార్థులతో బోర్డుపై రాయించి ఉపధ్యాయులకు తగు సూచనలు చేసారు. ఈ కార్యక్రమంలో ఆదనపు ప్రాజెక్ట్ అధికారి కేజీ నాయక్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

బిటి రోడ్డు పనులు పూర్తి చేయాలి

- మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్

ప్రజాశక్తి-డోన్

అబిరెడ్డిపల్లి చెరువు నుంచి డోన్ పట్టణంలోని తారకరామనగర్ వరకు పది రోజుల్లో బీటీ రోడ్డు పనులు పూర్తి చేయాలని ఆర్ అండ్ బి ఏఈ.శ్రీకాంత్, కాంట్రాక్టర్లను మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్ ఆదేశించారు. సోమవారం అబిరెడ్డిపల్లి చెరువు నుంచి డోన్ పట్టణంలోని తారకరామనగర్ వరకు వేస్తున్న రోడ్డు పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రూ.4.5 కోట్లతో జరుగుతున్న అభివృద్ధి పనులకు సంబంధించి ఇప్పటికే ప్రధాన రహదారికి ఇరువైపులా మున్సిపల్ నీటి పైపులను మార్చడం జరిగిందన్నారు. విద్యుత్ స్తంభాల తరలింపు ప్రక్రియ కూడా పూర్తయిందని, కేవలం బిటి రోడ్డు పనులు మాత్రమే పూర్తి చేయాల్సి ఉందని, పది రోజుల్లో పూర్తి చేసి ప్రజలకు ఇబ్బంది లేకుండా రోడ్ల సౌకర్యాన్ని కల్పిస్తామన్నారు. డోన్‌లో ప్రజలు ఎటువైపు నుంచి వచ్చిన సుందరమైన మంచి రోడ్లను అందుబాటులోకి తెచ్చామన్నారు.

అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న డోన్ మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్

పెండింగ్ వేతనాలు ఇవ్వాలి : సిఐటియు

ప్రజాశక్తి - ఆత్మకూర్

స్వచ్ఛభారత్ కార్మికులకు 14నెలల పెండింగ్ వేతనాలు వెంటనే ఇవ్వాలని సిఐటియు పట్టణ కార్యదర్శి రామ్ నాయక్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు స్వాములు, స్వచ్ఛ భారత్ గ్రామీణ పారిశుధ్య కార్మికుల యూనియన్ నాయకులు స్వామి దాసు, వెంకటేశ్వర్లు, సుధాకర్, రవితేజ డిమాండ్ చేశారు. స్వచ్ఛ భారత్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సోమవారం పట్టణంలోని సుదర్శన వర్మ భవనం నుంచి బస్టాండ్ మీదుగా ఎంపీడీవో కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి ఎంపిడిఓకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ గ్రామాల్లో చెత్తాచెదారాన్ని సేకరించి ఊరి చివర వేసి గ్రామాల పరిశుభ్రతకు ప్రజలకు అంటురోగాలు రాకుండా చూస్తూ నిత్యం సేవలు చేస్తున్న స్వచ్ఛభారత్ కార్మికులకు వేతనాలు అందక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఒకపక్క రోజురోజుకు ధరలు పెరిగి నిత్యవసర వస్తువుల ధరలు ఆకాశాన్ని తాకుతూ ఉంటే ఇచ్చే అతి తక్కువ వేతనాలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటూ స్వచ్ఛభారత్ కార్మికులు నిత్యం పనిచేస్తున్నారని, నెలనెల వేతనాలు ఇవ్వకుండా అధికారులు పనులు మాత్రం చేయించుకుంటూ ఉన్నారని పేర్కొన్నారు. పెండింగ్ వేతనాలు ఇవ్వాలని సర్పంచుల చుట్టూ జిల్లా అధికారుల చుట్టూ తిరిగిన ఏమాత్రం ఫలితం లేదన్నారు. వేతనాలు ఇవ్వమని అధికారులను అడుగుతే పనులు చాలించుకోండని చెప్పడం దారుణం అన్నారు. రూ.10వేలు జీతం ఇవ్వాలని జీవో నెంబర్ 680 వచ్చినా నేటికీ అమలు కావడం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు కార్మికులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా వేతనాలు సక్రమంగా చెల్లిస్తామని ఒక ప్రక్క ప్రచారం చేసుకుంటున్న వాస్తవానికి చిన్న ఉద్యోగస్తులకు నెలలు తరబడి వేతనాలు అందకపో వడంతో మానసికంగా కృంగిపోతున్నారన్నారు. తక్షణమే పెండింగ్లో ఉన్న వేతనాలు చెల్లించేలా జిల్లా కలెక్టర్, డిపిఓ తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్షులు మా బాష, స్వచ్ఛభారత్ కార్మికులు వెంకటరాముడు, రామకృష్ణ, లింగన్న, రాజశేఖర్, లక్ష్మయ్య, చిన్న రత్నమయ్య, ఏసన్న, బాలరాజు, తదితరులు పాల్గొన్నారు.

ఎంపీడీవో కార్యాలయం వద్ద ఆందోళన నిర్వహిస్తున్న కార్మికులు

పక్కా గృహాల కోసం

చెంచు గిరిజనులు ధర్నా

- మద్దతుగా పాల్గొన్న సిపిఎం నాయకులు

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

పక్కా గృహాలు మంజూరు చేయాలని కోరుతూ ఆత్మకూరు మండలం బైర్లూటి చెంచుగూడెం గిరిజనులు సోమవారం నంద్యాల కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు సిపిఎం జిల్లా నాయకులు మద్దతు తెలుపుతూ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వి.ఏసురత్నం మాట్లాడుతూ బైర్లూటీ చెంచుగూడెంలో సుమారు 275 కుటుంబాలు అనేక సంవత్సరాల నుండి జీవిస్తున్నారని, గతంలో కేవలం 60 కుటుంబాలకు మాత్రమే ఆర్‌డిటి ద్వారా పక్కా గృహాలు మంజూరు చేశారని అవి కూడా నేడు శిథిలావస్థకు చేరాయన్నారు. గిరిజనులందరికీ పక్కా గృహాలు మంజూరు చేయాలని కోరారు. అనంతరం సిపిఎం, గూడెం సర్పంచ్ సహకారంతో గిరిజన మహిళలు స్పందన కార్యక్రమంలో వచ్చి జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. స్పందించిన జిల్లా కలెక్టర్ వెంటనే హౌసింగ్ ఈఈతో మాట్లాడి వెంటనే 100 కుటుంబాలకు పక్కా గృహాలు మంజూరు చేస్తున్నామని, గృహ నిర్మాణం కోసం అవసరమైన కడ్డీలు, సిమెంట్, ఇసుక వారం రోజుల్లో అందిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు టి.రామచంద్రుడు, రత్నమయ్య, బాల వెంకట్, గిరిజన గూడెం సర్పంచి సత్యవతమ్మ, పొదుపు మహిళా లీడర్‌తో పాటు పొదుపు మహిళలు పాల్గొన్నారు.

ఆందోళన కు సంఘీభావం తెలుపుతున్న సిపిఎం నాయకులు

ఫేషియల్ యాప్ నుండి మినహాయించాలి

- అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్, సిఐటియు

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

ప్రభుత్వం ఇచ్చిన సెల్ ఫోన్‌లు పని చేయడం లేదని, కావున లబ్ధిదారుల ఫేషియల్ యాప్ నుండి మినహాయించాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ.నాగరాజు, ఎపి అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జి.షేభారాణి, ఎం.నిర్మలమ్మలు జిల్లా కలెక్టర్‌ను కోరారు. అంగన్వాడీల సమస్యల పరిష్కరించాలని కోరుతూ సోమవారం స్పందన కార్యక్రమంలో కలెక్టర్‌కు సిఐటియు, ఎపి అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడీ సెంటర్స్‌లో వివిధ యాప్ల ప్రభావం వల్ల అనారోగ్య సమస్యలతో ఉన్న అంన్‌వాడీఆలకు ప్రభుత్వం నాణ్యతలేని సెల్ ఫోన్స్ ఇవ్వడం ద్వారా ఏ వర్కు చేయలేక ఇబ్బంది పడుతున్నారని అన్నారు. చంటి పిల్లలను అంగన్వాడీ సెంటర్‌కు తీసుకురావడంలోనూ ఇబ్బందులు ఉన్నాయని తెలిపారు. బండి ఆత్మకూరు, మహానంది సెక్టార్లను ఆత్మకూరు ప్రాజెక్టులో కలపడం వల్ల ప్రతి నెలా రెండుసార్లు సార్లు సమావేశాలకు వచ్చేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు. ఐసిడిఎస్ అధికా రులను మహానంది ,బండి ఆత్మకూరు మండలాలకు కలిపి సపరేట్‌గా నంద్యాల్లోనే సమావేశం నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి వి.బాల వెంకట్, అంగన్వాడీ యూనియన్ జిల్లా నాయకురాలు డి.నిర్మలమ్మ, నాగరాణి, సునీత, సరస్వతి, రమణమ్మ, వసంత, లక్ష్మి రామేశ్వరి, చంద్రకళ, వరలక్ష్మి మల్లేశ్వరి, లక్ష్మినారాయణమ్మ, శారద తదితరులు పాల్గొన్నారు.

'స్పందన' కరువు..

ప్రజాశక్తి - చాగలమర్రి

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రతి సోమవారం నిర్వహించే స్పందన కార్యక్రమానికి చాగలమర్రి మండలంలో స్పందన కరువైంది. సోమవారం చాగలమర్రి పట్టణంలో తహశీల్దారు కార్యాల యంలో నిర్వహించిన స్పందనలో కేవలం నలుగురు అధికారులు, ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన స్పందనకు కేవలం ఎంపీడీవో మహబూబ్ దౌలా, ఎంఈవో నియామతుల్లా మాత్రమే హాజరయ్యారు. మండలంలోని అధికారులు స్పందన కార్యక్రమం అంటే ఎంత అలుసో దీన్నిబట్టే అర్థం అవుతోందని ప్రజలు చర్చించుకుంటున్నారు.

స్పందనకు హాజరైన నలుగురు అధికారులు

పోలీసు స్పందనకు 125 ఫిర్యాదులు

- చట్ట పరిదిలో న్యాయం చేస్తాం : ఎస్పి

ప్రజాశక్తి, నంద్యాల కలెక్టరేట్

పోలీస్ స్పందనకు 125 ఫిర్యాదులు వచ్చాయని, వాటిని విచారణ జరిపి చట్ట పరిదిలో న్యాయం చేస్తామని జిల్లా ఎస్పి కె.రఘువీర్ రెడ్డి తెలిపారు. సోమవారం స్థానిక జిల్లా పోలీస్ కార్యాలయంలో స్పందన కార్యక్రమాన్ని ఎస్పి నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుండీ విచ్చేసిన ఫిర్యాదిదారుల సమస్యలను జిల్లా ఎస్పీ అడిగి తెలుసుకుని సంబంధిత అధికారులతో స్వయంగా ఫోన్‌లో మాట్లాడి చట్టపరిధిలో సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. ఫిర్యాదులు పునరావృతం కాకుండా చూడాలని, నిర్లక్ష్యంగా వ్యవహరించరాదన్నారు. స్పందన ఫిర్యాదులలో ఎక్కువగా సివిల్ తగాదాలు, కుటుంబ కలహాలు, అన్నదమ్ముల ఆస్థి పంపకాలలో మనస్పర్ధలు, ఉధ్యోగం ఇప్పిస్తామని మోసాలు తదితర సమస్యలు ఉన్నాయి. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ జి.వెంకట రాముడు, స్పెషల్ బ్రాంచ్ డీస్పీ జె.వి సంతోష్, తాలూకా యూపిఎస్ ఇన్స్పెక్టర్ దస్తగిరి బాబు, స్పెషల్ బ్రాంచ్ ఎస్ఐ సూర్యమౌళి పాల్గొన్నారు.

వినతులు స్వీకరిస్తున్న జిల్లా ఎస్పీ

గుడిసె వాసులకు పట్టాలు ఇవ్వాలి : సిపిఎం

ప్రజాశక్తి - నందికొట్కూరు టౌన్

నందికొట్కూరు పట్టణంలోని కర్నూల్ రోడ్ బి ఆర్ ఆర్ నగర్‌లో సర్వే నెంబర్లు 589, 590, 595లో ఇల్లు లేని నిరుపేదలు గుడిసెలు వేసుకుని నివాసం ఉంటున్న వారికి వెంటనే పట్టాలు ఇవ్వాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం నాగేశ్వరావు డిమాండ్ చేశారు. సోమవారం సిపిఎం నాయకులు పి పకీరు సాహెబ్, టి గోపాలకృష్ణ, వేణుగోపాల్, నాగన్న, గుడిసె వాసులతో కలసి గుడిసె వేసుకుని ఉన్న వారికి వెంటనే పట్టాలు ఇవ్వాలని తాసిల్దార్ రాజశేఖర్ బాబుకి వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇల్లులేని నిరు పేదలు బి ఆర్ ఆర్ నగర్‌లో 589, 590, 595 సర్వేనెంబర్‌లో గత 15 సంవత్సరముల నుండి గుడిసెలు వేసుకుని నివాసం ఉంటున్నారన్నారు. గుడిసె వాసులకు మౌలిక సదుపాయాలు కల్పించాలని సిపిఎం ఆధ్వర్యంలో అనేక రూపాల్లో ఆందోళన చేయడంతో అధికారులు స్పందించి విద్యుత్ స్తంభాలు, మంచినీటి సౌకర్యం, రోడ్లు తదితర సౌకర్యాలు కల్పించడం జరిగిందని అన్నారు. గుడిసె వాసులకు పట్టాలు ఇవ్వాలని అనేక రూపాల్లో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిం చామన్నారు. తహశీ ల్దార్ రాజశేఖర్ బాబు వెంటనే స్పందించి నిజమైన గుడిసె వాసులను గు ర్తించి సర్వే చేసి పట్టాలు పంపిణీ చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం నాయకురాలు సాహిదాభి, సోడా బిబి, గుడిసె వాసులు శాంతమ్మ, సుబ్బమ్మ, లక్ష్మీదేవి, నాగమ్మ, పకీరయ్య గుడిసె వాసులు పాల్గొన్నారు.

వినతి పత్రం ఇస్తున్న సిపిఎం నాయకులు

శ్రీశైలానికి తగ్గిన నీటి ప్రవాహం

ప్రజాశక్తి - శ్రీశైలం ప్రాజెక్ట్

కృష్ణ ఎగువ పరి వాహక ప్రాంతాల నుండి శ్రీశైలం జలాశయానికి నీటి ప్రవాహం తగ్గుముఖం పట్టింది. ఎగువ జూరాల నుండి గేట్ల ద్వారా నీటిని నిలిపివేశారు. సోమవారం సాయంత్రం 6 గంటల సమయానికి విద్యుత్ ఉత్పాదనతో 41,693 క్యూసెక్కులు నీరు మాత్రమే జలాశయానికి చేరుకున్నాయి. అదే సమయానికి సుంకేసుల, హంద్రీ నుండి కూడా నీటి ప్రవాహం నిలిచిపోగా.. జలాశయ నీటిమట్టం 849.80 అడుగులకు చేరి, నీటి నిల్వ సామర్థ్యము 79.6340 టిఎంసిలుగా నమోదు అయింది. ఇదే నీటి ప్రవాహము కొనసాగితే పూర్తిస్థాయికి మరో రెండు వారాలు పట్టవచ్చు అని అధికారులు భావిస్తున్నారు.

గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి

ఇంటి వద్దకే సంక్షేమ ఫలాలు : ఎమ్మెల్యే శిల్పా

ప్రజాశక్తి - బండి ఆత్మకూర్

ప్రజల ఇంటి వద్దకే ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయని ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని జీ లింగాపురం గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు భారీ గజమాలతో వైసిపి నాయకులు బా రెడ్డి ధరణి రెడ్డి కృష్ణారెడ్డి, నరసింహారెడ్డి, నరెద్దుల సుబ్బారెడ్డి, వెంకట నాగిరెడ్డి ఘన స్వాగతం పలికారు. అనంతరం సర్పంచ్ సన్మాన రాధమ్మ, ఎంపీటీసీ సభ్యులు కొర్రపోలు అర్జున్‌ల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి, శ్రీశైలం నియోజకవర్గం సమన్వయకర్త శిల్పా భువనేశ్వర్ రెడ్డి గడపగడపకు వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని వర్గాలకు ప్రభుత్వం సంక్షేమ పథకాలను అందిస్తోందని అన్నారు. సమస్యలను పరిష్కరించాలని కొందరు ఎమ్మెల్యేకు వినతి పత్రాలు ఇవ్వగా.. అక్కడే అధికారుల సమక్షంలోనే పరిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు దే రెడ్డి చిన్న సంజీవరెడ్డి. ఆంధ్రప్రదేశ్ సిడిపిఎల్ డైరెక్టర్ డాక్టర్ శశికళ రెడ్డి, వైసిపి నాయకులు సహకార సంఘం అధ్యక్షులు బూరం శివలింగం, నాయకులు పాల్గొన్నారు

వెలుగోడు సర్పంచిపై కేసు నమోదు

ప్రజాశక్తి - వెలుగోడు

ప్రభుత్వ ఉద్యోగుల విధులకు ఆటంకం కలిగించారని వెలుగోడు సర్పంచి జయపాల్, అతని అనుచరులపై సర్వేయర్ల సంఘము నంద్యాల జిల్లా అధ్యక్షుడు ఉపేంద్ర పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. సర్వేయర్ల సంఘం నంద్యాల జిల్లా అధ్యక్షుడు ఉపేంద్ర సోమవారం మాట్లాడుతూ చాగలమర్రి పట్టణంలోని సచివాలయం-4 నందు రీ సర్వేకు సంబం ధించిన పనులను నలుగురు సర్వేయర్లు ఆదివారం రాత్రి చేసుకు ంటుండగా వెలుగోడు సర్పంచ్ జయపాల్ తన అనుచరులైన వైస్ ఎంపీపీ-1 నసిరుద్దీన్ (చికెన్ బాబు), ఎంపీటీసీ రాజేష్, వైసిపి ప్రధాన నాయకుడు బాషా (గాంధీనగర్ ఎంపీటీసీ భర్త)లతో కలిసి దుర్భాషలాడుతూ దాడి చేశారని అన్నారు. తహసీల్దార్ నారాయణరెడ్డికు, పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. సర్వేయర్లపై దాడి చేసిన సర్పంచ్ జైపాల్‌ను , ఎంపిటిసిలను పదవి నుంచి తొలగించి, కఠినంగా శిక్షించాలని ఉపేంద్ర డిమాండ్ చేశారు. అయితే ఈ ఘటనపై ఆర్‌డిఓ దాసు కూడా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సోమవారం విచారణ చేశారు.

డప్పు కళాకారుల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి - మిడతూరు

డప్పు కళాకారుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కెపివిఎస్ జిల్లా నాయకురాలు రంగమ్మ అన్నారు. సోమవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో డప్పు కళాకారులతో ఎంపీడీవో జీఎం రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డప్పు కళాకారులను గుర్తించి డిపిఆర్ఓ ద్వారా గుర్తింపు కార్డులు అందజేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాజేష్, యువరాజ్, ఏసన్న, లింగస్వామి, రమణ, రాముడు, తదితరులు పాల్గొన్నారు.

టిడిపితోనే రాష్ట్రంలో సుభిక్ష పరిపాలన

- ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి

ప్రజాశక్తి - బేతంచెర్ల

రాష్ట్రంలో సుభిక్ష పరిపాలన కావాలంటే చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలని డోన్ నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మవరం సుబ్బారెడ్డి అన్నారు. సోమవారం బేతంచెర్ల నగర పంచాయతీ కొత్త బస్టాండు నందు మండల కన్వీనర్ ఉన్నం ఎల్లా నాగయ్య, పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్షావలి చౌదరి అధ్యక్షతన భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి మాట్లాడారు. ప్రస్తుతం రాష్ట్రంలో అరాచక పరిపాలన కొనసాగుతోందన్నారు. రాబోయే ఎన్నికల్లో వైసిపి ప్రజలు చిత్తుచిత్తుగా ఓడించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు, నంద్యాల పార్లమెంటు ఉపాధ్యక్షులు పోలూరు వెంకటేశ్వర రెడ్డి, పోలూరు రాఘవరెడ్డి డోన్ నియోజకవర్గం గౌరవ సలహాదారుడు తిరుమలేష్ చౌదరి, రాష్ట్ర ముస్లిం నాయకులు జాకిర్ల బేగ్, బుగ్గనపల్లి రమేష్, రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యదర్శి రవీంద్ర నాయక్, మేకల నాగరాజు, రూబెన్, కౌన్సిలర్స్ రామాంజనేయులు, రామ్ గోపాల్, రామ్మూర్తి, నంద్యాల మధు, బుక్కాపురం సర్పంచ్ నాగరాజు, మద్దిలేటి రెడ్డి, కెవి సుబ్బారెడ్డి, నియోజకవర్గ వాణిజ్య కమిటీ అధ్యక్షుడు రేగటి భీమారెడ్డి, జావాజి వెంకటేశ్వర్లు పట్టణ బీసీ సెల్ అధ్యక్షుడు టైలర్ రాముడు, అరుణ్ కుమార్, ఫయాజ్, నియోజకవర్గ వంశీకృష్ణ, , కుమ్మరి శ్రీనివాసులు, లక్ష్మన్న, శ్రీధర్, బాలరాజు, మోహన్ రెడ్డి, ఆవుల రామకృష్ణ, మస్తాన్వలి, ఉరుకుందు, కానాల అంజి, ఆవుల శివయ్య, రవి, రామవరం శివ, తిమ్మరాజు తదితరులు పాల్గొన్నారు.

మిని మేనిఫెస్టోను వివరిస్తున్న ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి

నీటి ఎద్దడిని నివారించండి : చైర్మన్

ప్రజాశక్తి - నందికొట్కూరు

నందికొట్కూరు పట్టణంలో నీటి ఎద్దడిని నివారించాలని మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి అన్నారు. సోమవారం మున్సిపల్ కమిషనర్ పి.కిషోర్ ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్ దాసి.సుధాకర్ రెడ్డి అధ్యక్షతన పట్టణ పురపాలక సంఘం కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. సమావేశంలో పట్టణంలో వివిధ వార్డులలో కరెంటు స్తంభాలు శిథిలావస్థకు చేరుకున్నాయని,కూలడానికి సిద్ధంగా ఉన్న స్తంభాల స్థానంలో నూతన కరెంటు స్తంభాలు ఏర్పాటు చేయాలని 17వ వార్డు కౌన్సిలర్ అబ్దుల్ రవూఫ్, 12వ వార్డు కౌన్సిలర్ లాలు ప్రసాద్ విన్నవించారు. 24వ వార్డు కౌన్సిలర్ పి.చాంద్ బాషా మాట్లాడుతూ పారిశుధ్య పనులు చేపట్టాలని కోరారు. 7వ వార్డు కౌన్సిలర్ నాయబ్ మాట్లాడుతూ అబుబక్కర్ మస్జిద్ దగ్గర ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు చేయడం కోసం దిమ్మెలు కట్టారని, నెలలు గడుస్తున్న ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు చేయడం లేదని ప్రశ్నించారు. 7వ వార్డులో అభివృద్ధి పనులు చేపట్టాలని తన వార్డును కూడా అధికారులు దృష్టిలో తీసుకొని సిసి రోడ్లు డ్రైనేజీలు ఇతర అభివృద్ధి పనులు చేపట్టాలని కోరారు. 20 వార్డు కౌన్సిలర్ అబ్దుల్ హమీద్ మాట్లాడుతూ తన వార్డులో సిసి రోడ్లు వేసిన తర్వాత క్యూరింగ్ కోసం వేసిన మట్టిని కాంట్రాక్టర్లు తీసుకువెళ్లకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని అన్నారు. సిసి రోడ్డుకు వేసిన మట్టి అక్కడే ఉండి పోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని తక్షణమే మట్టిని తరలించాలని కోరారు. నాలుగో వార్డ్ కౌన్సిలర్ బోయ జయము మాట్లాడుతూ పబ్లిక్ టాయిలెట్ కు సంబంధించిన వివరాలను అందించాలని గత కౌన్సిల్ సమావేశంలోనే అడిగానని అధికారులు ఇంతవరకు వివరాలు అందించలేదని వాపోయా రు. తక్షణమే వివరాలు అందజేయాలని కోరారు. ఐదో వార్డు కౌన్సిలర్ షేక్ రేష్మ మాట్లాడుతూ బైపాస్ రోడ్డులో అరువులు కట్టుకొని అరుగుపక్కన మట్టిని వేశారని రోడ్డుకు అడ్డంగా మట్టి ఉండడంతో ప్రజలకు రాకపోకలు తీవ్ర ఇబ్బందికరంగా మారాయని తక్షణమే సిసి రోడ్లు, అర్వుల వద్ద ఉన్న మట్టిని తొలగించాలని కోరారు. ఈ సందర్భంగా చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ పారిశుద్ధ్యం లోపించకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వర్షాకాలంలో ప్రజలు దోమల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొ ంటున్నారని తక్షణమే ఫాగింగ్ మిషన్ల ద్వారా పట్టణంలో పలు వార్డుల్లో ఫాగింగ్ నిర్వహించాలని మున్సిపల్ కమిషనర్ శానిటరీ ఇన్స్పెక్టర్లను ఆదేశించారు.

న్యాయవాది హత్య నిందితులను శిక్షించాలి

ప్రజాశక్తి - బనగానపల్లె

విజయవాడకు చెందిన న్యాయవాది ఆదిశేషు విఠల్ బాబును హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని బార్ అసోసియేషన్ అధ్యక్షులు టిఆర్ జగన్నాథ రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం పట్టణంలోని జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో న్యాయవాదులు న్యాయవాది హత్యకు నిరసనగా విధులను బహిష్కరించి కోర్టు ముందు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్య తలెత్తితే న్యాయస్థానాల్లో పరిష్కారం చేసుకోవాలని, హత్య చేయడం దారుణమన్నారు. కార్యక్రమంలో సీనియర్ అడ్వకేట్ పరశు రామిరెడ్డి, బాబావలి, బార్ జనరల్ సెక్రటరీ నరసింహారెడ్డి, న్యాయవాదులు వీఆర్ ప్రకాష్ రెడ్డి, నొస్సం నాగేంద్ర రెడ్డి, రాజకుళ్ళాయి, ముజాహిద్, రఘురామిరెడ్డి, షేక్షావలి, విక్రం తదితరులు పాల్గొన్నారు.

ఆళ్లగడ్డ: న్యాయవాది ఆదిశేషు విటల్ బాబును హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని ఆళ్లగడ్డ అడ్వకేట్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు రమణయ్య, ఉపాధ్యక్షులు మురళీధర్ గౌడ్, కార్యదర్శి శివప్రసాదరావు, కోశాధికారి తిరుపాల్ రెడ్డిలు డిమాండ్ చేశారు. పట్టణంలోని కోర్టులో నిరసన తెలిపి విఠల్‌బాబు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. న్యాయవాదులు ఖాజా హుస్సేన్, వెంకటసుబ్బయ్య, సుబ్బయ్య, లత, చందన, తోట నరసయ్య, పుత్త మురళి బాబు, షద్రక్, క్లర్కులు జాకీర్(గోల్డ్), అజయ్, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూర్ : ఆత్మకూర్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు సోమ వారం విధులను బహిష్కరించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ నాయకులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బార్ ప్రెసిడెంట్ కేశవరెడ్డి, జనరల్ సెక్రెటరీ గొడుగు రవి కుమార్, సీనియర్ న్యాయవాది గోవిందరెడ్డి, నూర్ అహ్మద్, సుధాకర్ రెడ్డి, వెంకటేశ్వర్లు, నగేష్, గిరి, రాజు, అబ్దుల్, రబ్ సింగ్, ఆసిఫ్ అలీఖాన్, బలరాం, ప్రాతకోటభాస్కర్, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

కోర్టు ముందు నిరసన తెలుపుతున్న న్యాయవాదులు

ఆత్మకూరులో..నిరసన తెలుపుతున్న న్యాయవాదులు

బాధితులకు బియ్యం అందజేస్తున్న ఎమ్మెల్యే ఆర్థర్

అగ్ని ప్రమాద బాధితులకు ఎమ్మెల్యే సాయం

ప్రజాశక్తి - పాములపాడు

అగ్ని ప్రమాదంలో నష్టపోయిన బాధితులను ఎమ్మెల్యే ఆర్థర్ పరామర్శించి, ఆర్థిక సహాయం అందజేశారు. మండలంలోని వేంపెంట గ్రామంలో ఆదివారం నాడు బిసి కాలనీలో జిల్లెల్ల.హుస్సేన్ ఆలాం గృహంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల అగ్ని ప్రమాదం జరిగింది. సోమవారం ఎమ్మెల్యే వేంపెంటకు వచ్చి ఘటన స్థలాన్ని పరిశీలించారు. జిల్లా కలెక్టర్‌తో చరవాణిలో మాట్లాడి కుటుంబానికి ఆర్థిక సాయం అందే విధంగా చూడాలని ఎమ్మెల్యే కోరారు. కుటుంబ సభ్యులతో ప్రభుత్వం నుండి ఆర్థిక సహాయం అందే విధంగా చూస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో గోపికృష్ణ, తహశీల్దార్ రత్న రాధిక, సర్పంచ్ మాణిక్యమ్మ, వైస్ ఎంపీపీ వెంకటేశ్వర్లు, సింగిల్ విండో చైర్మన్ రమణారెడ్డి, డైరెక్టర్ రామసుబ్బయ్య, వైసిపి నాయకులు రమణారెడ్డి, దానమయ్య, తదితరులు పాల్గొన్నారు.

వైఎస్ఆర్ బీమా తక్షణ సాయం అందజేత

ప్రజాశక్తి - మిడుతూరు

మండలంలోని కనుమూరు గ్రామంలో శ్రీనివాసులు శనివారం సహజంగా మరణించడంతో వైఎస్ఆర్ బీమా తక్షణ సాయంగా రూ.10 వేలను మృతుడి భార్య వరలక్ష్మికి సర్పంచి జీవరత్నం సోమవారం అందజేశారు. ఇంకా బీమా ద్వారా వచ్చే లక్ష రూపాయలను త్వరగా వచ్చే విధంగా చూస్తామని సర్పంచి అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కళ్యాణ్ సింగ్, శివ, రమేష్, వాలంటీర్లు, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

చెంచు గిరిజన కుటుంబాలను ఆదుకోవాలి

ప్రజాశక్తి - శ్రీశైలం ప్రాజెక్ట్

చెంచు గిరిజన కుటుంబాలను ఆదుకోవాలని కొమరం భీం ఆదివాసి గిరిజన సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు వై. ఆశీర్వాదం కోరారు. సోమవారం శ్రీశైలం ప్రాజెక్టు కాలనీ స్థానిక ఐటీడీఏ ఏపీవో మురళికి కొమరం భీం ఆదివాసి చెంచు గిరిజన సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దాదాపు 20 కుటుంబాలు పెదారుట్ల గ్రామంలో బ్రతుకుతెరువు లేదని వెంకటాద్రి పాలెంలో పూర్వీకులు భూమి సాగు చేసుకుంటున్నారని, భూమి అక్కడ ఉందని తెలిపారు. ఆ భూమిని ఇప్పించాలని ప్రకాశం జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, డిఎఫ్ఓ, మంత్రి ఆదిములపు సురేష్ మంతనాల గూడెంకు వచ్చిన సందర్భంగా వినతి పత్రాలు ఇచ్చామన్నారు. మార్కాపురం డిఎఫ్ఓతో మాట్లాడి వీరికి ఇస్తామని చెప్పారన్నారు. అయితే 20 కుటుంబాలు ఉంటే కేవలం ఆరు కుటుంబాలకే ఇస్తామని చెప్తున్నారన్నారు. అక్కడ రైతులతో విచారించి న్యాయం చేకూరుస్తారని, వీరి కుటుంబాలను ఆదుకుంటారని విజ్ఞప్తి చేస్తూన్నమన్నారు. ఈ కార్యక్ర మంలో నాయకులు కుడుముల వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.